
ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY

5



కృష్ణా జిల్లా వార్తలు

సోమవారం 15 సెప్టెంబరు 2025





జోరువాన

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- మొవ్వలో అత్యధిక వర్షపాతం

మచిలీపట్నం, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆదివారం భారీ వర్షం కురిసింది. ఉదయం 8.30 గంటల వరకు మొవ్వలో అత్యధికంగా 96.2 మిల్లీమీటర్లు, అత్యల్పంగా పెడనలో 4.5 మిల్లీ మీటర్లు పడింది. జిల్లా సగటు వర్షపాతం 41.5 మిల్లీమీటర్లుగా నమోదైంది. పమిడిముక్కలలో 84.6 మిల్లీమీటర్లు, గుడ్లవల్లేరులో 76.8, కంకిపాడులో 76.0, కోడూరులో 74.8, తోట్లవల్లూరులో 65.6, ఉంగుటూరులో 63.8, ఉయ్యూరులో 59.6, పెనమలూరులో 51.2, మచిలీపట్నంలో 46.2 మిల్లీ మీటర్ల వర్షం పడింది. మిగిలిన మండలాల్లో 40 మిల్లీ మీటర్ల కంటే తక్కువగా వర్షపాతం నమోదైంది. ఈ నెల 18వ తేదీ వరకు కోస్తాతీరం వెంబడి పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ ఆదివారం హెచ్చరించింది. కాగా, శని, ఆదివారాల్లో కురిసిన వర్షం వరిపైరుతోపాటు ఇతర పంటల ఎదుగుదలకు దోహదపడుతుందని రైతులు చెబుతున్నారు.

దేవుడి ఆస్తులకు శఠగోపం!





2007లో రంగనాయక స్వామి ఆలయ భూముల వేలం

మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబసభ్యులు, అనుయాయుల కొనుగోలు

- పుష్కలంగా ఆదాయం ఉన్నా భూములు వేలం వేయడంపై టీడీపీ నేతల ఆరా
- అధికారాన్ని అడ్డుపెట్టుకుని పేర్ని నాని చేసిన బాగోతం వెలుగులోకి..
- ఈ భూములపై న్యాయపోరాటానికి టీడీపీ నాయకులు సిద్ధం

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం: మచిలీపట్నం నగరం నడిబొడ్డున రంగానాయక స్వామి ఆలయం ఉంది. ఈ ఆలయం ఆవరణలో ప్రధాన రహదారి వెంబడి 100కుపైగా వివిధ రకాల షాపులు ఉన్నాయి. వీటిపై వచ్చే ఆదాయంతో ఆలయాన్ని ఎలాంటి ఆర్థికపరమైన లోటుపాట్లు లేకుండా నడిపే వెసులుబాటు ఉంది. ఇదిలా ఉంటే, ఈ ఆలయానికి మచిలీపట్నం శివారులో 216 జాతీయ రహదారికి దగ్గరలో బైపాస్ రహదారి రింగ్ రోడ్డుకు అత్యంత సమీపంలో సర్వే నెంబరు 197లో 5.33 ఎకరాల భూమి ఉంది. 2004లో మచిలీపట్నం ఎమ్మెల్యేగా ఎన్నికైన పేర్ని నాని అత్యంత విలువైన ఈ భూమిపై కన్నేశాడు. అప్పటి దేవదాయ, ధర్మదాయశాఖ అధికారులపై ఒత్తిడితెచ్చి ఈ భూములను వేలం వేసేలా వ్యూహం రచించాడు. ఆలయానికి చెందిన ఈ భూమిలో హైటెన్షన్ విద్యుత్ వైర్లు ఉన్నాయని, ఈ భూములను ఎవ్వరూ కొనుగోలు చేయరనే

మిగతా 6లో..

మచిలీపట్నంలో ప్రసిద్ధి చెందిన రంగనాయక స్వామి ఆలయ భూములను తక్కువ ధరకు మాజీ మంత్రి పేర్ని నాని కొట్టేశారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఆర్థిక ఇబ్బందులు లేకున్నా అధికారాన్ని అడ్డుపెట్టుకుని దేవదాయశాఖ అధికారులపై ఒత్తిడి తెచ్చి ఆలయ భూములను వేలం వేయించారని సమాచారం. ఆ తర్వాత తక్కువ ధరకు తన కుటుంబ సభ్యులు, అనుయాయులతో కొనుగోలు చేయించారని తెలిసింది. దీనిపై ఆధారాలు సేకరించిన టీడీపీ నాయకులు న్యాయపోరాటానికి సిద్ధమయ్యారు.



బెడిసి కొట్టింది!

పర్యాటక యూనిట్ల ప్రైవేటీకరణకు ముందుకురాని సంస్థలు

- నేటితో ఆసక్తి వ్యక్తీకరణ గడువు పూర్తి
- హరిత బెర్మ్‌పార్క్‌ను తాకట్టు పెట్టి బ్యాంకు నుంచి రుణం
- లీగల్ సమస్యలు వస్తాయన్న ఉద్దేశంతో వెనుకడుగు
- భవానీ ద్వీపం, సూర్యలంక, నాగార్జున సాగర్ ప్రాజెక్టులపైనా అనాసక్తి
- ఉద్యోగుల ఆందోళనలు, న్యాయ పోరాటాల నేపథ్యంలోనూ అయిష్టత

పర్యాటక యూనిట్లను ప్రైవేటీకరించాలన్న అధికారుల నిర్ణయం బెడిసి కొట్టింది. విజయవాడ డివిజన్ పరిధిలోని పర్యాటక యూనిట్లను నిర్వహించటానికి ఏ ప్రైవేటు సంస్థ కూడా ఆసక్తి చూపలేదు. సోమవారంతో నోటిఫికేషన్ గడువు పూర్తికానుంది. దీంతో 5వ తేదీ వరకు గడువు పొడిగించాలని భావిస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): విజయవాడ డివిజన్ పరిధిలోని హరిత బెర్మ్‌పార్క్ (పున్నమి), భవానీ ద్వీపం, సూర్యలంక, నాగార్జున సాగర్ తదితర పర్యాటక యూనిట్లను ప్రైవేటీకరణ చేసేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అయితే వీటిని నిర్వహించటానికి ఏ ఒక్క ప్రైవేటు సంస్థ కూడా ధైర్యం చేయలేదు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓఅండ్ఎం) పేరుతో అప్పగించే వీటికి భారీగా పెట్టుబడులు పెట్టి నిర్వహించే బదులు.. అదేదో తాము స్వయంగానే బయట చేసుకుంటే వ్యాపారం బాగుంటుందన్న ఆలోచనలు చేయటంతో ఏ సంస్థ కూడా ముందుకు రాలేదని తెలుస్తోంది. కొన్ని ప్రైవేటు హోటల్స్ యాజమాన్యాలు సమావేశాలు పెట్టుకున్నా కూడా ఆసక్తి వ్యక్తీకరించటానికి వెనుకాడాయి. ఆదివారం వరకు ఒక్కటంటే ఒక్క సంస్థ కూడా ఆసక్తి చూపలేదు. సోమవారం వరకు గడువు ఉన్నా

మిగతా 6లో..

ప్రత్యక్ష, పరోక్ష పూజల టికెట్లు విడుదల

దుర్గగుడిపై దేవీనవరాత్రుల్లో భక్తులకు అవకాశం

టికెట్ల వివరాలు వెల్లడించిన ఈవో శీనానాయక్



ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): దుర్గామల్లేశ్వర దేవస్థానంలో ఈ నెల 22 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు జరగనున్న దసరా మహోత్సవాల్లో నిర్వహించే ప్రత్యేక ఖడ్గమాలార్చన, కుంకుమార్చన, శ్రీచక్రనవావరణార్చన, చండీయాగం టికెట్లను ఈవో వి.కె.శీనానాయక్ ఆదివారం విడుదల చేశారు. ఖడ్గమాలార్చన ఈ నెల 23 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు పదిరోజుల పాటు ఒక షిఫ్టు మాత్రమే నిర్వహిస్తారు. ఉదయం 5 నుంచి 6 గంటల వరకు నిర్వహించే ఖడ్గమాలార్చనకు రుసుం రూ.5,116 చెల్లించాల్సి ఉంటుంది. 22వ తేదీ దసరా ప్రారంభం రోజున అమ్మవారికి స్నపన కార్యక్రమం ఉన్నందున ఆరోజు ఖడ్గమాలార్చన ఉండదు. ప్రత్యేక కుంకుమార్చనకు మూలా నక్షత్రం రోజున రూ.5,000 రుసుం చెల్లించాలి. మిగతా అన్ని రోజులు రూ.3వేల చొప్పున రుసుం చెల్లించాలి. దసరా ప్రారంభం రోజున ఉదయం 9 గంటల నుంచి మాత్రమే నిర్వహిస్తారు. 23వ తేదీ నుంచి ఉదయం 7 గంటల నుంచి కుంకుమార్చనలు ప్రారంభమవుతాయి. ప్రత్యేక శ్రీచక్రనవావరణార్చన ప్రతిరోజూ ఒక షిఫ్టులోనే ఉదయం 9 గంటల నుంచి నిర్వహిస్తారు. ఇందుకు రుసుం రూ.3వేలు చెల్లించాలి. ప్రత్యేక చండీయాగం ఉదయం 9 గంటల నుంచి ఒక షిఫ్టు మాత్రమే నిర్వహిస్తారు. రుసుం రూ.4వేలు చెల్లించాలి. ప్రత్యక్షంగా పాల్గొన్న భక్తులు ఇరువురిని ముఖమండపం ద్వారా అమ్మవారి దర్శనానికి అనుమతిస్తారు. రుసుం చెల్లించిన భక్తులు పూజలో పాల్గొనేందుకు సంప్రదాయ వస్త్రధారణలోనే రావాలి. మొబైల్ ఫోన్‌లు, కెమెరాలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించారు. ఉదయం 3.30 నుంచి 10.30 గంటల వరకు వన్‌టౌన్ గాంధీజీ మునిసిపల్ హైస్కూల్‌లో, గట్టు వెనుక భవానీఘాట్‌లో దేవస్థానం ఏర్పాటు చేసిన ఉచిత బస్సుల ద్వారా కొండపైకి చేరుకోవాల్సి ఉంటుంది. సొంత వాహనాలను అనుమతించరు. దీంతో పాటు వెబ్‌సైట్‌లోను పరోక్ష టికెట్లను కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు.

దసరా ఏర్పాట్లు @ రూ.4 కోట్లు

ఇంద్రకీలాద్రిపై ఉత్సవాలకు నిధుల కేటాయింపు

కొండ దిగువన పనులకు రూ.2.54 కోట్లు

కొండపైన పనులకు రూ. 1.50 కోట్లు

22 నుంచి ప్రారంభం కానున్న దేవీ నవరాత్రులకు చురుగ్గా ఏర్పాట్లు

ఇంద్రకీలాద్రిపై ఈ నెల 22వ తేదీ నుంచి జరగనున్న దసరా ఉత్సవాలకు దుర్గామల్లేశ్వర స్వామి ఆలయ అధికారులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. రూ.4 కోట్ల విలువైన పనులను ఇప్పటికే కాంట్రాక్టర్లకు అప్పగించారు. కొండ దిగువన రూ.2.54 కోట్లు, కొండపైన 1.50 కోట్లతో పనులు చేయనున్నారు.

ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గామల్లేశ్వర దేవస్థానంలో ఈ నెల 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్న దసరా మహోత్సవాల ఏర్పాట్లు ఊపందుకున్నాయి. కొండ దిగువున, కొండపైన సుమారు రూ.4 కోట్ల విలువ గల పనులను కాంట్రాక్టర్లకు అధికారులు అప్పగించారు. సాధారణంగా ఆయా పనులకు సంబంధించి ఎస్టిమేటెడ్ కాంట్రాక్టు వ్యాల్యూ కన్నా టెండర్ ప్రీమియం తగ్గించినప్పటికీ ఇంకా ఎక్కువగానే ధరలు ఉన్నట్లుగా చెప్పుకుంటున్నారు. వాస్తవంగా ఏటా దుర్గగుడిలో దసరా ఉత్సవాలకు సంబంధించి ఎస్టిమేటెడ్ వ్యాల్యూ పెరుగుతూనే ఉంది. మెటీరియల్‌ను శాశ్వతంగా ఏర్పాటు చేసుకోకపోవటంతో ఎప్పటికప్పుడు క్యూలు ఏర్పాటు, ఇతరత్రా పనుల కోసం భారీగా నిధులు వ్యయమవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. కొండ దిగువున తాత్కాలిక క్యూల ఏర్పాటుకు ఎస్టిమేటెడ్ కాంట్రాక్టు వ్యాల్యూ రూ.32,66,191 నిర్ధారించారు. తొలుత అంచనా రూ.39 లక్షలుగా ఉండటం విశేషం. అయితే 15 శాతం లెస్‌తో విజయవాడకు చెందిన గొరిపర్తి భాస్కర్ సాయి ఈ టెండర్‌ను రూ.27,76,262 దక్కించుకున్నారు. వినాయకుడి గుడి దగ్గర నుంచి ఘాట్ రోడ్డు టోల్‌గేట్ వరకు తాత్కాలిక వాటర్ ప్రూఫ్ షామియానాలకు రూ.40 లక్షలకు ఎస్టిమేషన్ వేయగా, ఎస్టిమేటెడ్ కాంట్రాక్టు వ్యాల్యూ రూ.33,66,886 నిర్ధారించారు. విశాఖపట్నానికి చెందిన బాలాజీ సప్లయర్స్ 18.90 శాతం లెస్‌తో రూ.27,30,544 దక్కించుకున్నారు. స్నాన ఘాట్ల వద్ద షామియానాలు, షెడ్లు ఏర్పాటు చేయటానికి రూ.50 లక్షలు అంచనా వేశారు. తాడేపల్లిగూడేనికి చెందిన కె.కిషోర్ 18 శాతం లెస్‌తో రూ.34,68,347 దక్కించుకున్నారు. దీని ఎస్టిమేటెడ్ వ్యాల్యూ తొలుత రూ.42.29 లక్షలుగా ఉంది. తెప్పోత్సవంలో వినియోగించే హంస వాహనానికి విద్యుద్దీకరణ, మరమ్మతుల కోసం రూ.11.70లక్షలు అంచనా వేశారు. అయితే ఎస్టిమేటెడ్ వ్యాల్యూ రూ.9.60 లక్షలుగా నిర్ధారించారు. దీనిపై 23.99 శాతం లెస్‌తో రూ.7.30 లక్షలకు పైగా టెండర్ వ్యాల్యూతో గుడివాడకు చెందిన

మిగతా 6లో..



కొండపైన పనులు ఇలా..

కొండపైన క్యూల ఏర్పాటుకు రూ.13లక్షలు, షామియానాకు రూ.14లక్షలు, విద్యుత్ లైట్లకు రూ.80 లక్షలు, 11రోజుల పాటు 40 వీఐపీ వాహనాలకు రూ.17లక్షలు, ప్రధాన ఆలయం, ఉపాలయాలకు, అవసరమైన చోట్ల మరి కొన్ని ప్రదేశాలలో పెయింటింగ్‌కు రూ.10.50 లక్షలు, సుమారు రెండున్నర కిలో మీటర్లు ఐరన్ మెష్ ఏర్పాటుకు సుమారు రూ.8.50 లక్షలు, వీఐపీ వాహనాలకు, దేవస్థానం బస్సులు, ఇతర వాహనాలకు మొత్తం 50 మంది డ్రైవర్లు, కండక్టర్లు, సూపర్‌వైజర్‌లకు 11 రోజుల పాటు రూ.3.50 లక్షలు ఖర్చు చేయనున్నారు. కాగా, మహా మండపంలో సీసీటీవీ ఆపరేషన్, కమాండ్ కంట్రోల్ రూమ్‌ల కోసం రూ.32.74 లక్షలకు ఎస్టిమేటెడ్ కాంట్రాక్టు వ్యాల్యూను నిర్ణయించారు.



● ఎయిర్‌పోర్టులో దుర్గమ్మ

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ బిల్డింగ్ అరైవల్ బ్లాక్, డిపార్చర్ బ్లాక్‌లలో కనకదుర్గమ్మ చిత్రపటాలను ఆదివారం ఆవిష్కరించారు. ప్రయాణికులు దుర్గమ్మను దర్శించుకునేందుకు వీటిని ఏర్పాటు చేసినట్టు దుర్గగుడి ఈవో వి.కె.శీనానాయక్ తెలిపారు. -ఇంద్రకీలాద్రి-ఆంధ్రజ్యోతి

సమాజ దిశను మార్చే మేధస్సు

- అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకం
- ఇంజనీర్లు లేనిదే ప్రగతి లేదు
- ఇంజనీరింగ్ నైపుణ్యంతోనే.. అభివృద్ధి
- నేడు ఇంజనీర్స్ డే సందర్భంగా..

6

వెంకన్న ఆస్తులపై ఆందోళన వద్దు

- మంత్రి కొల్లు రవీంద్ర

6

ఎరువుల దుకాణంలో కలెక్టర్ తనిఖీలు

- రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న బాలాజీ

జంటగా వృద్ధిలో పైపైకి..

ఈ ఆర్థిక సంవత్సరంలో దూసుకుపోతున్న ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలు

- వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాలలో ఎన్టీఆర్ జిల్లా గణనీయ వృద్ధి
- వ్యవసాయ రంగంలో కృష్ణా ప్రగతి వీచిక.. పారిశ్రామికంపై కన్ను
- సేవా రంగంలో ముందుకెళ్లడానికి కృష్ణాజిల్లాలో అపార వనరులు
- రెండు జిల్లాల నుంచి జిల్లా వృద్ధి ప్రణాళికలు సిద్ధం
- నేటి కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రికి వివరించనున్న లక్ష్మీశ, బాలాజీ



అన్ని రంగాల్లోనూ ఎన్టీఆర్, కృష్ణాజిల్లాలు పురోభివృద్ధి సాధించే దిశగా ఈ ఆర్థిక సంవత్సరంలో అడుగులు వేస్తున్నాయి. భవిష్యత్తులో విప్లవాత్మక ఆర్థికాభివృద్ధి దిశగా పయనించనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలలో తమ వంతు పాత్రను పోషించబోతున్నాయి. జిల్లాల ఆర్థికాభివృద్ధికి తీసుకునే భవిష్య ప్రణాళికలను రెండు జిల్లాల కలెక్టర్లు సోమవారం ముఖ్యమంత్రితో జరిగే కలెక్టర్ల సమావేశంలో వివరించబోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యతలు, ప్రాజెక్టులకు ఇచ్చే నిధుల మంజూరుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): కృష్ణాజిల్లా ఈ సారి ప్రధాన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించింది. మచిలీపట్నంలో నిర్మిస్తున్న పోర్టుపై దృష్టి సారించింది. బందరు పోర్టు పనులు ప్రస్తుతం 46 శాతం పూర్తయ్యాయి. వచ్చే ఏడాది కల్లా పూర్తి చేయగలిగితే.. కృష్ణాజిల్లా దశ తిరగనుంది. జిల్లా రూపు రేఖలే మారనున్నాయి. మచిలీపట్నం పోర్టు ద్వారా కంటెయినర్ ఇండస్ట్రీ ఏర్పడుతుంది. అనేక పరిశ్రమలు ఏర్పాటుకు బీజం పడుతుంది. ప్రధానంగా పోర్టు నుంచి లాజిస్టిక్స్ ట్రాన్స్‌పోర్ట్ జరుగుతుంది. ఇవన్నీ జిల్లాకు అదనపు ఆదాయాన్ని, వృద్ధిని తెచ్చిపెడతాయి. వ్యవసాయం, ఆక్వా ప్రధానంగా ఉన్న జిల్లా ముఖచిత్రం ఒక్కసారిగా పారిశ్రామిక ప్రగతిని సాధించటానికి అవకాశం దక్కుతుంది. జిల్లా పారిశ్రామిక ప్రగతి దిశగా అడుగులు వేస్తే ఊహించని వృద్ధి జరుగుతుంది. అందుకే కలెక్టర్ బాలాజీ దీనికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా ఆదేశించారు. గిలకలదిండి ఫిషింగ్ హార్బర్‌పై

మిగతా 6లో..



మహిళా ప్రయాణికులతో ముచ్చటిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

స్త్రీశక్తితో మహిళా సాధికారతకు ఉత్తేజం

» ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

బస్‌స్టేషన్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం పథకం విజయవంతంగా అమలవుతోందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. స్త్రీశక్తితో మహిళా సాధికారతకు సరికొత్త ఉత్తేజం వచ్చిందని, లబ్ధిదారుల ఆనందంతో చెబుతున్న మాటలే అందుకు నిదర్శనమని కలెక్టర్ అన్నారు. ఆదివారం కలెక్టర్ విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌ను సందర్శించి వివిధ మార్గాల్లో వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న బస్సుల్లోని మహిళా ప్రయాణికులతో మాట్లాడారు. కలెక్టర్ పలువురు మహిళలను స్త్రీశక్తి పథకం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇబ్బందులు ఉంటే 1100 టోల్‌ఫ్రీ నెంబరుకు కాల్‌చేసి తెలియపరచాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, విద్య, ఉద్యోగం, ఉపాధి, ఇతర అవసరాల కోసం ఆర్థిక భారం లేకుండా బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తూ సాధికారతతో సరికొత్త మైలురాళ్లను చేరుకుంటున్నారన్నారు. పథకం ప్రవేశపెట్టిన సీఎం చంద్రబాబుకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.

నారా దేవాన్ష్‌కు శాప్ చైర్మన్ అభినందన

విజయవాడ (స్పోర్ట్స్), సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : తొమ్మిదేళ్ల వయస్సులోనే చదరంగంలో ఫాస్టెస్ట్ చెక్‌మేట్ సాల్వర్-175 పజిల్స్‌లో ప్రపంచ రికార్డు సాధించిన నారా దేవాన్ష్‌కు శాప్ చైర్మన్ రవినాయుడు అభినందనలు తెలిపారు. లండన్ వెస్ట్ మినిస్టర్ హాల్‌లో జరిగిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డుల వేడుక జరిగింది. వేదికపై నారా దేవాన్ష్ అవార్డు అందుకున్నారు. గత ఏడాది చెక్ మేట్ మారథాన్ 175 చెక్ మేట్ సవాళ్లను పరిష్కరించి దేవాన్ష్ ప్రపంచ రికార్డు సాధించాడు. గతంలో చెస్ డొమైన్ లోనూ రికార్డులు నెలకొల్పిన దేవాన్ష్ చదరంగం పట్ల ఆయనకున్న అసాధారణ దృష్టి, అంకిత భావం, మక్కువే ప్రపంచ రికార్డును సంపాదించిపెట్టింది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.



వీఆర్వో, ప్రజాప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ఎరువుల దుకాణంలో కలెక్టర్ తనిఖీలు

గుడ్లవల్లేరు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : గుడ్లవల్లేరు మన గ్రోమోర్ ఎరువుల దుకాణంలో కలెక్టరు డీకే బాలాజీ ఆదివారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. దుకాణంలో యూరియా స్టాక్‌ను పరిశీలించారు. యూరియా పంపిణీ నిర్వహణ తీరును వీఆర్వో ప్రకాష్‌ను అడిగి తెలుసుకొన్నారు. గుడ్లవల్లేరు పీఏసీఎస్ చైర్మన్ ఎనిగళ్ల నాగేశ్వరరావును యూరియా అవసరాలను అడిగారు. ఇంకా మండలంలో ప్రతీ సొసైటీకి 15 నుండి 20 టన్నులు ఇస్తే మూడవ కోటాకు సరిపోతుందని నాగేశ్వరరావు చెప్పారు. యూరియాను జాగ్రత్తగా పంపిణీ చేసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు కార్యలయ అధికారి పొట్లూరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం విమానాశ్రయానికి పింగళి పేరు పెట్టాలి

» బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య

గవర్నర్‌పేట, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : జాతీయ పతాక రూపశిల్పి, స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య పేరును విజయవాడ, గన్నవరం విమానాశ్రయానికి పెట్టాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది. ఆదివారం విజయవాడ హనుమాన్‌పేటలోని శ్రీరాజరాజేశ్వరీ కళ్యాణ మండపం (శంకరమఠం)లో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశానికి సమాఖ్య గౌరవాధ్యక్షుడు కొప్పవరపు వెంకట బలరామకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కొప్పవరపు మాట్లాడుతూ, బ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలని, సమాజ సేవకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. పింగళి వెంకయ్య పేరును గన్నవరం విమానాశ్రయానికి పెట్టాలని, ప్రతి నియోజకవర్గంలో బ్రాహ్మణ భవన్, కర్మల భవన్ ఏర్పాటు చేయాలని తీర్మానించారు. హనుమాన్‌పేట శంకర మఠం శ్రీరాజరాజేశ్వరీ కళాపీఠం ట్రస్ట్ అధ్యక్షునిగా కొప్పవరపు బలరామకృష్ణమూర్తిని నియమించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

నవంబరులో 'చలో ఢిల్లీ'

» ఆర్‌ఎస్‌యూ జాతీయ అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి

విజయవాడ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు దాటినా విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని రెవల్యూషనరీ విద్యార్థి సంఘం (ఆర్‌ఎస్‌యూ) జాతీయ అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి ఆరోపించారు. నగరంలో నిర్వహించిన ఆర్‌ఎస్‌యూ 10వ రాష్ట్ర మహాసభలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన హామీలు అమలు చేయాలని కోరుతూ నవంబరులో 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఐఐటీ, ఐఐఎం, ఎన్‌ఐటీ, సెంట్రల్ యూనివర్సిటీలు.. నిధులు లేక కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. యూనివర్సిటీల్లో అధ్యాపకులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమించి కేంద్రప్రభుత్వం కాలం వెళ్లదీస్తోందన్నారు. పెండింగ్‌లో ఉన్న గిరిజన సెంట్రల్ యూనివర్సిటీలను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. అమరావతిలో విద్యాశాఖ కార్యాలయాలన్నీ ఒకే ప్రాంతంలో ఉండేలా శాశ్వత భవనాలు నిర్మించాలని ఆయన కోరారు.

జంటగా వృద్ధిలో పైపైకి..

(5వ పేజీ తరువాయి)

కూడా ప్రధానంగా దృష్టి సారించారు. ఈ హార్బర్ కనుక వస్తే ఆక్వా రంగానికి మంచి ఊతం ఇస్తుంది. మచిలీపట్నం పోర్టుకు కనెక్టివిటీ ముఖ్యం. దీనికోసం రోడ్ల విస్తరణాభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది. వీటికి సంబంధించిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రికి కలెక్టర్ నివేదించనున్నారు. జిల్లాలో సేవా రంగం తక్కువగా ఉంది. సేవా రంగాన్ని గణనీయంగా పెంపొందించుకునేందుకు అవకాశాలు ఉన్నాయి. కృష్ణాజిల్లా టూరిజంగా అభివృద్ధి చెందటానికి అన్ని అవకాశాలు ఉన్నాయి. బీచ్‌లు, సాగర తీరాలు, నదీ తీరాలు, మడ అడవులు, దీవులు ఉన్నాయి. వీటిపై కూడా దృష్టి సారిస్తే సేవా రంగంలోనూ కృష్ణా జిల్లా దూసుకుపోయే అవకాశం ఉంది. ఎన్టీఆర్‌జిల్లా 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆగస్టు నాటికి రూ.1,12,057 కోట్ల జిల్లా దేశీయ స్థూల ఉత్పత్తి (జీడీడీపీ) సాధించి రికార్డు సృష్టించింది. అలాగే తలసరి ఆదాయం రూ.4,17,412లను సాధించింది. గత ఆర్థిక సంవత్సరం 2024-25లో జిల్లా దేశీయ స్థూల ఉత్పత్తి (జీడీడీపీ) రూ.94,561 కోట్లు కాగా, తలసరి ఆదాయం రూ.3,53,150గా ఉంది. 2047 నాటి కల్లా తగిన ప్రణాళికలతో రూ. 18,23,203 కోట్ల జీడీడీపీని, రూ.62,88,851 తలసరి ఆదాయాన్ని సాధించే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఈ లక్ష్యాలను కలెక్టర్ లక్ష్మీశ ముఖ్యమంత్రికి వివరించనున్నారు.

» అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకం

» ఇంజనీర్లు లేనిదే ప్రగతి లేదు

» ఇంజనీరింగ్ నైపుణ్యంతోనే.. అభివృద్ధి

సమాజ దిశను మార్చే మేధస్సు

నేడు ఇంజనీర్స్ డే సందర్భంగా..



(విజయవాడ-ఆంధ్రజ్యోతి)

మనిషి మేధస్సుకు శాస్త్రీయత తోడైతే జరిగే అద్భుతాలు ప్రపంచ దశ, దిశను మార్చేస్తాయి. భవిష్యత్తు తరాల జీవన గమనాన్ని ముందుగానే గ్రహించి, వారికి కావాల్సిన సౌకర్యాలను సిద్ధం చేయడం ఒక్క ఇంజనీర్ వల్లే అవుతుందనడంలో అతిశయోక్తి లేదు. భావితరాల వందేళ్ల అవసరాలను గుర్తించి సమాజ మౌలిక వసతుల కల్పనకు అంచనాలు వేయగలగే ఇంజనీర్ మేధస్సును అందుకోవడం ఎవరితరం కాదు. సమాజానికి అవసరమైన సాగు, తాగునీరు అందించడం, సురక్షిత, సౌకర్యవంత ప్రయాణానికి బాటలు వేయడం, కళ్లు చెదిరే ఇంద్రభవనాలను నిర్మించడం ఇంజనీర్‌కే సాధ్యమవుతుంది. బడి నుంచి గుడి వరకు, గ్రామం నుంచి నగరం వరకు భవనాలు, రోడ్లు, వంతెనలు, కాలువలు, తాగునీటి పైప్‌లైన్‌లు ఏదైనా నిర్మాణం చేయగలిగే సత్తా ఇంజనీర్ల సొంతం. నేటితరం మానవ మనుగడ సజావుగా సాగుతుందంటే.. దాని వెనుక ఎందరో ఇంజనీర్ల కష్టం దాగి ఉంది. 'నేడు ఇంజనీర్ల దినోత్సవం' సందర్భంగా వారు సాధించిన ఘనతను జ్ఞప్తికి తెచ్చుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.

దేశం గర్వించగదగ్గ ఇంజనీర్ భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినోత్సవం సెప్టెంబరు 15న ఇంజనీర్స్ డే జరుపుకుంటున్నాం. కర్ణాటకలోని మద్దినేహళ్లి అనే చిన్న గ్రామంలో 1861 జన్మించిన ఆయన 19వ మైసూరు మహారాజు ఆస్థానంలో పని చేశారు. 1927 నుంచి 1955 వరకు స్టీల్ బోర్డు ఆఫ్ డైరక్టర్‌గా ఉన్నారు. వరద నీటి నుంచి హైదరాబాద్‌ను రక్షించింది, దక్కన్ నీటి పారుదల వ్యవస్థ నిర్మాణం చేసింది, కోతకు గురికాకుండా విశాఖపట్నం తీరాన్ని కాపాడింది, తిరుమల మధ్య రోడ్డు నిర్మాణం చేసింది విశ్వేశ్వరయ్యే. రైలులో ప్రయాణిస్తూ- ముందు కొంత దూరంలో రైలు పట్టాలు పగిలి పోయాయని విశ్వేశ్వరయ్య గుర్తించి, పెను ప్రమాదాన్ని ఆపగలిగారని చరిత్ర చెబుతోంది.

ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఇంజనీర్ల అద్భుతాలు

ఉమ్మడి కృష్ణాజిల్లా ఆర్థిక, సామాజిక అభివృద్ధి వెనుక ఎందరో ఇంజనీర్ల కృషి ఉంది. జిల్లా ఆర్థిక పరిపుష్టిలో ఇంజనీర్ల భాగస్వామ్యం ఉందనడానికి బలమైన నీటిపారుదల వ్యవస్థే నిదర్శనం. 1957లో నిర్మాణం చేసిన ప్రకాశం బ్యారేజీ నిర్మాణం జిల్లా స్థితిగతులనే మార్చేసింది. డెల్టా భూములకు కేవలం గురుత్వాకర్షణ(గ్రావిటీ) ద్వారానే నీళ్లు పారేలా ప్రధాన కాలువలు, అనుసంధాన కాలువల డిజైన్ ఇంజనీర్ల మేథో శక్తికి ప్రత్యక్ష సాక్ష్యం. ప్రకాశం బ్యారేజీ నిర్మాణానికి పూర్వమే.. కృష్ణానదికి ఆనకట్టవేసి నీటిని కాలువల ద్వారా బ్రిటీషర్స్ హయాంలోనే డెల్టాకు సరఫరా చేశారు. అప్పట్లో కొంత దూరం వరకు మాత్రమే సాగునీరు అందేది. బ్యారేజీ నిర్మాణంతో నేడు సముద్ర తీర ప్రాంతాల్లోని చౌడు భూములను సైతం కృష్ణాజలాలను మన ఇంజనీర్‌లు పంపారు. దీనితో పాటు మచిలీపట్నం మండలం సముద్రతీరంలోని మాలకాయలంక నుంచి కొత్తపల్లెతుమ్మలపాలెం వరకు సముద్రపు నీరు రాకుండా కరకట్ట నిర్మాణం, నాగాయలంక, కోడూరు ప్రాంతాల్లో సముద్రం కోతకు గురికాకుండా అవుట్‌ఫాల్ రీచ్‌లు, విజయవాడను ముంపు నుంచి కాపాడేందుకు బుడమేరు రిటైనింగ్ నిర్మాణం, కృష్ణా నది పరివాహకంలోని కృష్ణలంక, రాణిగారితోట, రామలింగేశ్వరనగర్‌కు రక్షణగా ఐదు కిలోమీటర్ల రిటైనింగ్ వాల్ నిర్మాణం, మెట్ట ప్రాంతాల్లో లిఫ్ట్ ఇరిగేషన్.. ఇవన్నీ ఇరిగేషన్ ఇంజనీర్‌లు సాధించిన ఘనతే. దివంగత ముఖ్యమంత్రులు డాక్టర్ ఎన్టీ రామారావు హయాంలో నిర్మాణమైన తరకటూరు సమ్మర్ స్టోరేజీ ట్యాంకు తీరగ్రామాల ప్రజల దాహార్తిని తీర్చుతుండగా, వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో నిర్మాణమైన పులిచింతల ప్రాజెక్ట్ కృష్ణా డెల్టాలకు అండగా నిలబడింది. జిల్లాలోని జాతీయ, రాష్ట్ర రహదారులతో పాటు గ్రామీణ రహదారులను ఎప్పటికపుడు అభివృద్ధి, మరమ్మతులు చేపడుతూ ప్రజల ప్రయాణాన్ని సులభతరం, సౌకర్యవంతం చేశారు. విజయవాడ నగరంలో ఆర్ అండ్ బీ అధికారులు నిర్మాణం చేసిన సివిల్ కోర్టు భవనాలు నగరానికి మరింత శోభను తీసుకొచ్చాయి.

భవిష్యత్తు అవసరాలు లక్ష్యం కావాలి



- ఆర్.మోహనరావు, ఎస్.ఈ., నీటి పారుదల శాఖ

భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉంటాయో వాటిని ముందుగానే గుర్తించగలడమే ఇంజనీర్ల ప్రధాన లక్ష్యం కావాలి. ప్రభుత్వాలు ప్రజాధనం వెచ్చించి నిర్మాణం చేసే ప్రతి ప్రాజెక్టు భావితరాల మనుగడకు ఉపయోగంగా ఉండాలి. గతంలో మా సీనియర్ ఇంజనీర్‌లు చేపట్టిన అద్భుత ప్రాజెక్టుల ద్వారా డెల్టా ప్రజలకు సాగునీటిని అందిస్తున్నాం. ప్రస్తుతం ఇంజనీరింగ్ వ్యవస్థ మరింత స్మార్ట్‌గా తయారవుతుంది. రానున్న రోజుల్లో ప్రజలకు మరింత సౌకర్యాలను అందించే వీలుంది.

అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకం



- సీహెచ్‌వీ నగేష్‌కుమార్, డీ.ఈ., పంచాయతీ రాజ్

సమాజ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకం. మానవ మనుగడకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేది ఇంజనీర్లే. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన అద్భుతాలు మాకందరికీ ఆదర్శం. జీవిత కాలంలో ఎన్నో ప్రజా ప్రయోజన నిర్మాణాలు చేశారు. భావితరాల ఇంజనీర్లకు ఆయన జన్మదినం ఓ పండుగ. నేటి తరం ఇంజనీర్లు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి.

వెంకన్న ఆస్తులపై ఆందోళన వద్దు

» మంత్రి కొల్లు రవీంద్ర



మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర, చిత్రంలో ఎంపీ కేశినేని, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం గొడుగుపేటలోని వెంకటేశ్వరస్వామి ఆలయానికి గొల్లపూడిలో ఉన్న ఆస్తులను పరిరక్షించడంతో పాటు, ఆలయానికి ఆదాయం సమకూర్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈమేరకు మచిలీపట్నం గొడుగుపేటలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విజయవాడ ఉత్సవ కమిటీ ప్రతినిధులు అందించిన రూ.45లక్షల చెక్కును స్వామివారి పాదాల వద్ద ఉంచారు. గొడుగుపేట భూనీలా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి విజయవాడ సమీపంలోని గొల్లపూడిలో ఉన్న 40 ఎకరాల భూమి అన్యాక్రాంతం చేస్తున్నారంటూ వస్తున్న వార్తలను మంత్రి ఖండించారు. దసరా ఉత్సవాల ఎగ్జిబిషన్ నిర్వహణకు స్థలాన్ని వారు వినియోగించుకోవడానికి అనుమతి కోరారు. విజయవాడ ఉత్సవాల నిర్వహణ కోసం 56 రోజులకు రూ.45 లక్షలు చెల్లించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అదే సమయంలో రైతులకు రూ.15లక్షలు చెల్లించడం హర్షణీయమన్నారు. కలెక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో ఒప్పందం చేసుకున్నామన్నారు. అవసరం మేరకు కోటి వ్యయంతో చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించామన్నారు. ఏడు ఎకరాలకు సంబంధించి కోర్టులో ఉన్న వివాదాలను కూడా వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆ దేవదేవుడి భూములను పరిరక్షించడం మా తక్షణ కర్తవ్యమని, అందుకోసం అవసరమైతే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి సదరు భూమి ద్వారా ఆలయానికి ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకుంటామన్నారు. 99 సంవత్సరాలకు లీజుకు ఇచ్చామనే వాదన పూర్తిగా అవాస్తవమన్నారు. భూముల ద్వారా ఆలయానికి ఆదాయం సమకూర్చడం, తద్వారా ఆలయాన్ని మరింతగా అభివృద్ధి బాటలో నడపిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ, తెలుగు వారి సంస్కృతి, కళలను ప్రజలందరికీ అందించే లక్ష్యంతో విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నామన్నారు. సాంస్కృతిక పర్యాటక కేంద్రంగా విజయవాడను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. దసరా ఉత్సవాలు అంటే అందరికీ మైసూర్ గుర్తొస్తుంది. అదేవిధంగా విజయవాడలో నిర్వహించాలనుకుంటున్నామన్నారు. దేవాలయ స్థలం విషయంలో అపోహలు నెలకొనడం బాధాకరమన్నారు. ఆలయ కమిటీ సభ్యులందరితో చర్చించిన తర్వాతే ఆలయానికి ఆదాయం కల్పించే నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం మాట్లాడుతూ, మచిలీపట్నంలో జరిగిన మసులా బీచ్ ఫెస్టివల్ స్ఫూర్తితో విజయవాడలో దసరా సందర్భంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. సొసైటీ ఫర్ వైబ్రేంట్ విజయవాడ అనే సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించాలని నిర్ణయించామన్నారు. పున్నమి ఘాట్, గొల్లపూడిలో విజయవాడ ఎక్స్‌పో, బందరు రోడ్డులో టూరిజం కార్నివాల్, ప్రకాశం బ్యారేజ్ పై అంతర్జాతీయ స్థాయి ఫైర్ వర్క్స్ నిర్వహిస్తామన్నారు. గొల్లపూడిలోని స్వామివారి భూమిలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సూచనలతో గొల్లపూడి గ్లోబల్ విలేజ్‌గా రూపొందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మోటమర్రి బాబాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దసరా ఏర్పాట్లు..

(5వ పేజీ తరువాయి)

తుమ్మల నరేంద్ర టెండర్ దక్కించుకున్నారు. స్నాన ఘాట్ల వద్ద ఫ్లోరింగ్ చదును చేయటానికి విజయవాడకు చెందిన వి.ఎస్.బి.డి.వి.ప్రసాద్ ఎస్టిమేటెడ్ కాస్ట్ రూ.16.42 లక్షలకుగాను 25.21 శాతం లెస్‌తో రూ.12.28 లక్షలకు టెండర్ దక్కించుకున్నారు. దీనికి తొలుత రూ.20లక్షలు అంచనా వేశారు. బాణాసంచా సరఫరా, బాణాసంచా పేల్చటం కోసం రూ.7.25 లక్షలు అంచనా వేయగా, టెండర్ ఎస్టిమేటెడ్ వ్యాల్యూ రూ.6.11లక్షలుగా తేలింది. నాలుగు శాతం లెస్‌తో రూ.5.86 లక్షలకు టెండర్‌ను కాకినాడకు చెందిన పెద్దిరెడ్డి సత్యనారాయణ మూర్తి దక్కించుకున్నారు. అర్జునవీధిలో తాత్కాలిక విద్యుద్దీకరణ కోసం రూ.40 లక్షలు అంచనా వేశారు. టెండర్ వ్యాల్యూ 32.72 లక్షలు ఉండగా, దీనిలో 25.20 శాతం లెస్‌తో రూ.24.47 లక్షలకు తెనాలికి చెందిన గాయత్రీ ఏజెన్సీస్ టెండర్ దక్కించుకుంది. అన్ని ఘాట్‌లు, కేశఖండనశాల ప్రాంతంలో తాత్కాలిక విద్యుద్దీకరణకు రూ.40 లక్షలు అంచనా వేయగా, రూ.32.84 లక్షలపై 25.20 లెస్‌తో రూ.24.56 లక్షలకు అదే కాంట్రాక్టర్ దక్కించుకున్నారు. కొండ దిగువున మైక్ ప్రసారాల ఏర్పాటుకు రూ.12లక్షలు అంచనా వేయగా, ఎస్టిమేటెడ్ కాంట్రాక్టు వ్యాల్యూ రూ.9,39,680 నిర్ధారించారు. ఈ కాంట్రాక్టును 25.20 శాతం లెస్‌తో రూ.7,02,880లకు కాంట్రాక్టు ఇచ్చారు. పోలీసు అధికారులకు లైవ్ వీక్షించేందుకు తాత్కాలిక సీసీ టీవీలను అద్దె ప్రాతిపదికన తీసుకునేందుకు రూ.9.50 లక్షలకు అంచనా వేయగా, ఎస్టిమేటడ్ కాస్ట్ రూ.7.80లక్షలకు రాగా, దీనిపై 1.40 శాతం ఎక్కువ ధరతో రూ.7.91 లక్షలకు మచిలీపట్నానికి చెందిన మేజిక్ ఐ సొల్యూషన్స్ టెండర్ దక్కించుకుంది. సీతమ్మవారి పాదాలు, కేశఖండన శాల వద్ద తాత్కాలిక జల్లు స్నానాలు ఏర్పాటు చేసేందుకు రూ.8.20లక్షలు అంచనా వేయగా, రూ.6.70 లక్షలు ఎస్టిమేటెడ్ కాస్ట్ వచ్చింది. దీని పై 19.89 లెస్‌తో గుడివాడకు చెందిన తుమ్మల నరేంద్ర రూ.5.37 లక్షలకు టెండర్ దక్కించుకున్నారు. ఈ మొత్తం అన్ని పనులకు సంబంధించి రూ.4,86,60,000 అంచనా వేయగా, ఎస్టిమేటెడ్ వ్యాల్యూ రూ.3,24,35,694 రాగా, లెస్‌లు, ఎక్సెస్‌లతో మొత్తం రూ.2,54,81,597 ఖర్చుగా వచ్చింది.

బెడిసి కొట్టింది!

(5వ పేజీ తరువాయి)

కూడా.. ఎవరూ ముందుకు వచ్చే పరిస్థితి కనిపించటం లేదు. దీంతో పర్యాటకశాఖ అధికారులు ఆర్‌ఎఫ్‌పీ గడువును అక్టోబరు 5 వరకు పొడిగించాలని భావిస్తున్నారు. సోమవారం పొడిగింపు పేరుతో నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం కనిపిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక యూనిట్ల ప్రైవేటీకరణపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

ముఖ్యమంత్రి ఆదేశాలకు భిన్నంగా..

ముఖ్యమంత్రి ఆదేశాలకు భిన్నంగా పర్యాటక శాఖ కార్యదర్శి అజయ్ జైన్ లాభాలు వచ్చే యూనిట్లను కూడా ప్రైవేటీకరణ జాబితాలో పెట్టారు. దీంతో వివాదం రాజుకుంది. విజయవాడ డివిజన్ పరిధిలో అయితే బ్యాంకులో తనఖా ఉన్న యూనిట్లను కూడా ప్రైవేటీకరణ జాబితాలో పెట్టారు. హరిత బెర్మ్ పార్క్ పై రూ. 150 కోట్ల రుణాన్ని తీసుకోవటం జరిగింది. ఈ రుణాన్ని రాష్ట్ర వ్యాప్తంగా కాటేజీలను అభివృద్ధి చెయ్యటం కోసం అని తీసుకున్నారు. ఇప్పటి వరకు రూ. 80 కోట్ల మేర అయితే పనులు జరిగాయి. సడెన్‌గా పనులు ఆపివేసి .. ప్రైవేటీకరణ జపం ఎత్తుకున్నారు. తాకట్టులో ఉన్న బరం పార్కును ఓఅండ్‌ఎం కింద నిర్వహించటానికి ఏ సంస్థ కూడా ఆసక్తి చూపలేదు. ఒకవేళ దీనిని కనుక తీసుకుంటే .. భవిష్యత్తులో లీగల్ సమస్యలు వస్తాయని సంస్థలు భావించాయి. తాకట్టులో ఉన్న ఏ ఆస్తిని కూడా మరొకరికి వాణిజ్యపరంగా అప్పగించటం అన్నది లీగల్‌గా సమస్యలను కలిగిస్తుందని సంస్థలు భావించినట్టు తెలుస్తోంది. రేపు బ్యాంకు తన తనఖాలో ఉన్న యూనిట్‌ను ఏ విధంగా మరొకరికి అప్పగిస్తారని ప్రశ్నిస్తే సమాధానం చెప్పుకునే పరిస్థితి ఉండదని భావించాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని హరిత బరం పార్కు వైపు ఏ సంస్థ కూడా కన్నెత్తి చూడటం లేదు. భవానీ ద్వీపం తరచూ వరద ముంపునకు గురయ్యే అవకాశం ఉందని వయబిలిటీ కాదని సంస్థలు భావించాయి. సూర్యలంక, నాగార్జున సాగర్ వంటి ప్రాజెక్టుల పట్ల కూడా ప్రైవేటు సంస్థలు ఆసక్తి చూపించలేదు. పర్యాటక శాఖ ఉద్యోగులు గట్టిగా ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నారు. న్యాయ పోరాటాలు దిశగా అడుగులు వేస్తున్నారు. దీంతో ఇబ్బందులు తలెత్తుతాయన్న ఉద్దేశ్యంతో ప్రైవేటు సంస్థలు ఏవీ ఆసక్తి చూపించటం లేదని తెలుస్తోంది.

ఆప్కాబ్‌కు జాతీయ బహుమతి

విజయవాడ, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్(ఏపీసీఓబీ) దేశంలోనే ద్వితీయ స్థానంలో నిలిచింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో "త్రి-టైర్ స్ట్రక్చర్"లో భాగంగా కో-ఆపరేటివ్ బ్యాంకుల పనితీరుకు ఆధారంగా ఇచ్చే ఈ అవార్డుల్లో రాష్ట్రానికి ద్వితీయ బహుమతి లభించింది. సిమ్లాలో జరిగిన నేషనల్ కో-ఆపరేటివ్ కాన్ఫరెన్స్‌లో మంగళవారం ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మీడియాకు విడుదలచేసిన లేఖలో తెలుపుతూ, ఆప్కాబ్ జాతీయస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో మొత్తం 13 డీసీసీబీలు కోర్ బ్యాంకింగ్(అన్ని బ్రాంచిలను ఒకే సెంట్రల్ సర్వర్‌తో అనుసంధానించడం)కు మారాయన్నారు. మొత్తం 465 బ్రాంచులు, 6 వేల టచ్‌పాయింట్లు కలిపి పీఏసీఎస్ కంప్యూటరైజేషన్ ప్రాజెక్టును విజయవంతంగా నిర్వహించామని, దీనివల్ల ఆధార్ ఈ కైవీసీ, డిజిటల్ పాస్‌బుక్, మెంబర్ సర్వీస్ కిట్లుతో ఆధునిక వసతులు కల్పించామన్నారు. భవిష్యత్తులో "విజన్ అమృత్‌కాల్ 2047"లో భాగంగా సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఆప్కాబ్ పనిచేస్తుందన్నారు.



బహుమతి అందుకుంటున్న గన్ని వీరాంజనేయులు

మహిమ గల కమండలం పేరిట రూ.3 కోట్లు స్వాహా

పెనమలూరు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : సింహాచలం దగ్గరలో రూ.వెయ్యి కోట్ల విలువైన మహిమ కలిగిన కమండలం ఉందని, దానిని అమ్మితే రూ.10 కోట్ల వరకు కమీషన్ వస్తుందని చెప్పి రూ.3 కోట్లకు ఒక రైతును మోసగించిన ఘటనపై పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు.. పోరంకికి చెందిన ఓ కౌలు రైతుకు ముదునూరుకు చెందిన వ్యక్తితో పరిచయం ఉంది. 2019లో అతను మరో వ్యక్తిని పరిచయం చేశాడు. అతను సింహాచలం సమీపంలో రూ.వెయ్యి కోట్ల విలువైన కమండలం ఉందని, దాన్ని అమ్మిపెడితే రూ.10 కోట్ల వరకూ కమీషన్ వస్తుందన్నాడు. నాటి నుంచి బెంగళూరు, హైదరాబాద్, వైజాగ్, రాజమండ్రి తదితర ప్రాంతాలకు కౌలు రైతును తీసుకెళ్లిన ఆ వ్యక్తి అనేకమందిని పరిచయం చేశాడు. ఖర్చుల కింద విడతలవారీగా సుమారు రూ.3 కోట్ల వరకు ఫోన్ పే, గూగుల పే ద్వారా అందుకున్నాడు. ఇక బాధితుడు.. నగదు బదిలీ చేయలేనని, తాను అప్పులపాలయ్యానని చెప్పాడు. తన డబ్బు తనకు తిరిగి ఇవ్వాలని అడిగాడు. చివరికి మోసపోయానని గ్రహించి శనివారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీ జనార్దన్ తదితరులు

రేపు ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమం సజీవ చరిత్ర పుస్తకావిష్కరణ

» ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్దన్

పెనమలూరు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఆగస్టు 1984 దేశ చరిత్రలో మరచిపోలేని మహాసంఘటన ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంపై సీనియర్ పాత్రికేయుడు విక్రం పూల బృందం రచించిన 'సజీవ చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించనున్నట్టు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్దన్ తెలిపారు. పోరంకి మురళీ రిసార్ట్సులో ఈనెల 16న సాయంత్రం 6గంటలకు జరగనున్న కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, జాతీయ పాత్రికేయులు ఎస్.వెంకటనారాయణ తదితరులు హాజరుకానున్నట్టు జనార్దన్ తెలిపారు. ఆదివారం మురళీ రిసార్ట్సులో విలేకరులతో జనార్దన్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ భావజాలాన్ని ఇప్పటితరానికి, రాబోయేతరానికి అందించే ఉద్దేశ్యంతో ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీని ఏర్పాటుచేసి పలు గ్రంథాలను ఇప్పటికే వెలువరించడం జరిగిందని తెలిపారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, అన్న ఎన్టీఆర్ పదవీచ్యుతుడైనప్పుడు రాష్ట్రంలో జరిగిన ఉద్యమం అంతకు మునుపెన్నడూ జరగలేదన్నారు. ఎన్టీఆర్ చరిత్ర మహోన్నతమైనదని, దానిని విద్యార్థులకు పాఠ్యాంశంగా చేర్చాల్సిన అవసరం ఎంతయినా ఉందని అభిప్రాయపడ్డారు. పుస్తక రచయిత విక్రం పూల మాట్లాడుతూ, 1984 ఆగస్టు ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం ఓ సజీవ చరిత్ర అని, చరిత్రలో ఈఘటనకు ఎనలేని ప్రాధాన్యత ఉందని తెలిపారు. తాము చూసింది, అనేక మార్గాల ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా పుస్తక రూపకల్పన చేశామని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రఘురాం, రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, టీడీపీ నాయకులు అనుమోలు ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

దేవుడి ఆస్తులకు శఠగోపం!

(5వ పేజీ తరువాయి)

ప్రచారం తెరపైకి తెచ్చాడు. దీంతో ఈ భూముల వేలంలో పాల్గొనేందుకు ఎవ్వరు రాకుండా తెరవెనుక చక్రం తిప్పాడు. 2007లో భూములను వేలం వేసేందుకు పూర్తి స్థాయి అనుమతులు తెచ్చి గజం భూమిని వెయ్యి రూపాయలు, రూ.1200లకు తన అనుయులతో కొనుగోలు చేయించాడు. కొంతకాలం తర్వాత ఈ భూమిలో ఉన్న హైటెన్షన్ విద్యుత్ స్తంభాలు, వైర్లను ఎలాంటి రుసుము కట్టకుండా తొలగించి, ఈ భూమి ధర పెరిగేలా చర్యలు తీసుకున్నాడు.

టీడీపీ నాయకుల ఆరోపణలు ఇవీ

మాజీ మంత్రి పేర్ని నాని 2004లో ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత రంగనాయక స్వామి ఆలయ భూములను కారు చౌకగా తన అనునయులతో కొనుగోలు చేయించడం, ఆ తర్వాత తన బంధువుల పేరుతో ఈ భూములను రిజిస్ట్రేషన్ చేయించడానికి సంబంధించిన అన్ని ఆధారాలను టీడీపీ నాయకులు ఐ.దిలీప్‌కుమార్, గొర్రెపాటి గోపిచంద్, పిప్పళ్ల కాంతారావు, వీవీ ఫణికుమార్ సేకరించారు. దీనిపై ఆదివారం శిడింబి అగ్రహారంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాచవరం వద్ద బైపాస్ రోడ్డు వెంబడి రంగనాయక స్వామి ఆలయానికి 5.33 ఎకరాల భూమి ఉందని తెలిపారు. ఈ భూమిని ఎం.వీరవెంకట సుబ్బారావు తదితరుల పేరుతో డాక్యుమెంట్ నెంబరు 6851/2012తో 1.33 ఎకరాలు కొనుగోలు చేసినట్లుగా చూపారని చెప్పారు. డాక్యుమెంట్ నెంబరు 5269/2012తో ఎల్.వెంకటరమణమూర్తి పేరుతో రెండు ఎకరాలు, డాక్యుమెంట్ నెంబరు 5060/2011తో ఎస్.మధుసూదనరావు తదితరుల పేరుతో రెండు ఎకరాలు కొనుగోలు చేసినట్లుగా చూపారని తెలిపారు. ఈ భూములను తక్కువ ధరకు కొనుగోలు చేయించి కొంత కాలం పాటు అలానే ఉంచారని తెలిపారు. పేర్ని నాని 2019లో మంత్రి పదవి చేపట్టిన తర్వాత తన కుటుంబ సభ్యుల పేరున భూములను రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఆరోపించారు. సర్వే నెంబరు 197లోని భూమిని డాక్యుమెంట్ నెంబరు 2627/2023తో పేర్ని జయసుధ పేరున, పేర్ని నాని మామ అయిన పట్టపు రామచంద్రరావు పేరున డాక్యుమెంట్ నెంబరు 12252/2022తో 250 గజాల చొప్పున స్థలాన్ని రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నారని చెప్పారు. ఇందుకు సంబంధించిన పత్రాలను చూపారు. కూటమి ప్రభుత్వంలో ఆలయ ఆస్తులను కాజేస్తున్నారని ఇటీవల ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి పేర్ని నాని రంగనాయక స్వామి ఆలయ భూములను కాజేయడంపై ఏం సమాధానం చెబుతారని వారు ప్రశ్నించారు. ఈ అంశంపై న్యాయ పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.

పీఎన్‌బీఎస్‌లో కలెక్టర్ లక్ష్మీశ ఆకస్మిక తనిఖీలు

బస్‌స్టేషన్ : ప్రయాణికుల భద్రత, బస్టాండ్ పరిశుభ్రతలో రాజీ ప్రసక్తే లేదని, ఆహార పదార్థాల విక్రయశాలలు కచ్చితంగా ఆహార భద్రతా ప్రమాణాలు పాటించాల్సిందేనని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ హెచ్చరించారు. ఆదివారం కలెక్టర్ లక్ష్మీశ విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్లాట్‌ఫాంలతో పాటు తాగునీటి పాయింట్లు, మరుగుదొడ్ల పరిసరాలను పరిశీలించారు. ప్రయాణికుల ఆహార భద్రతకు భరోసా కల్పించేలా పరిశుభ్రతా చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో పక్కా ప్రణాళిక, నిరంతర పర్యవేక్షణతో ప్రయాణికులు సంతృప్తి చెందేలా సౌకర్యాలతో సేవలందించాలన్నారు. ప్రాంగణంలోని దుకాణాలు, స్టాళ్లు తప్పనిసరిగా ధరల పట్టికలను ప్రదర్శించాలని ఆదేశించారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	140, 149, 160
చికెన్ విత్ స్కిన్	268
చికెన్ స్కిన్‌లెస్	278

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 545

రైతులకు సరిపడా యూరియా సరఫరా: ఏవో

పెనమలూరు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు మండలంలోని అన్ని గ్రామాల రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేశామని ఏవో శైలజ తెలిపారు. అన్ని గ్రామాల రైతులకు 545 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. గత వారం రోజుల్లోనే 210 మెట్రిక్ టన్నుల యూరియాను ప్రతి గ్రామ రైతుసేవా కేంద్రానికి, వ్యవసాయ పరపతి సంఘాలకు ఇచ్చామని తెలిపారు. వరి పండించే రైతులకు మూడో దఫాలో ఎకరానికి పాతిక కేజీల వంతున అందజేశామని తెలిపారు. ఒక్క పోరంకి గ్రామ వ్యవసాయ పరపతి సంఘానికే ఈసీజన్‌లో 65 మెట్రిక్ టన్నుల యూరియాను అందజేశామని, ఇంకా రాబోయే రోజుల్లో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంటుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఏవో తెలిపారు.



సెమినార్‌లో పాల్గొన్న విద్యార్థులు

సిద్ధార్థ వర్సిటీలో హిందీ దివాస్ వేడుకలు

కానూరు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కానూరులోని సిద్దార్థ డీమ్డ్ యూనివర్సిటీలో ఆదివారం వర్సిటీ ఎన్ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో హిందీ దివాస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వలంటీర్లు హిందీ భాష ప్రాధాన్యత, జాతీయ ఐక్యతతో దాని పాత్రపై సెమినార్ నిర్వహించారు. హిందీ నేర్చుకోవడం వల్ల ఉపయోగాలు వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జె. శివరాం ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గన్నవరం, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వెంకటరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గన్నవరం గాంధీబొమ్మ సెంటర్, గౌడపేట, తహసీల్దారు కార్యాలయం ఏరియా, ప్రభుత్వ ఆస్పత్రి, వీనస్ బజార్, పాత టీడీపీ కార్యాలయం సొసైటీపేట ప్రాంతాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు సరఫరాను నిలిపివేస్తున్నామని తెలిపారు.

నేత్ర వైద్యశిబిరం నేడు

గన్నవరం, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక రిటైర్డ్ ఉద్యోగు సంఘ కార్యాలయంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ అధ్యక్షుడు ఆవుటపల్లి మోహనరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్న ఒంటి గంట వరకు వైద్యులు పరీక్షలు చేస్తారని, రిటైర్డ్ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి

నందమూరి హరికృష్ణ కుమార్తె సుహాసిని

ఉయ్యూరు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో సంతోషం, సంతృప్తి కన్పిస్తుందని నందమూరి హరికృష్ణ కుమార్తె సుహాసిని అన్నారు. ముదునూరులో ఆదివారం మాజీ సర్పంచ్, టీడీపీ నాయకుడు మొవ్వ జ్ఞాన శేఖర్ తండ్రి, సీనియర్ టీడీపీ నాయకుడు రామారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై ఆయన చిత్ర పటం వద్ద సుహాసిని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో తాను పర్యటిస్తున్నానని, గత ప్రభుత్వంలో కన్నా కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరుగుతున్నాయని ప్రజలు తెలియజేస్తున్నారని వివరించారు. సీఎం చంద్రబాబు అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకం బస్సులలో ఉచిత ప్రయాణం పట్ల మహిళలు నీరాజనాలు పలుకుతున్నారన్నారు. ముదునూరు సర్పంచ్ మొవ్వ వెంకట నాగలక్ష్మి, ఉయ్యూరు చైర్మన్ వి.సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు. తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి, ఏఎంసీ చైర్మన్ కొండా ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రామారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నందమూరి సుహాసిని

సంక్షేమ పథకాలతో సంతోషం

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల సీఎం చంద్రబాబుకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి అన్నారు. గండిగుంటలో ఆదివారం పర్యటించి సూపర్‌సిక్స్ సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేసి ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేసున్నారని దుయ్యబట్టారు. వైసీపీ కుతంత్రాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు గుండె రాంబాబు, గ్రామ ఉపసర్పంచ్ దండమూడి రాంబాబు, కైలే శివ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాలను గండిగుంటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న దండమూడి చౌదరి

సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి చేయాలి

గన్నవరం, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సీతారాం ఏచూరి మృతి దేశ ప్రజలకు తీరనిలోటు అని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ఆర్థిక విశ్లేషకులు గన్నే వెంకట్రావు అన్నారు. మండలంలోని దావాజీగూడెం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అనుమోలు వెంకటేశ్వరరావు అధ్యక్షతన సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై ఏచూరికి లోతైన అవగాహన ఉండేదన్నారు. సమానత్వం, సోషలిజం కోసం అంకుటిత దీక్షతో పని చేశారన్నారు. ఆయన స్ఫూర్తి మరువలేనిదని కొనియాడారు. పలువురు సుందరయ్య విజ్ఞాన కేంద్రం సభ్యులు, సీపీఎం శ్రేణులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు, దుస్తుల పంపిణీ

కంకిపాడు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సేవా కార్యక్రమాల్లో విజయవాడ రూరల్ లయన్స్‌క్లబ్ ముందంజలో ఉంటుందని క్లబ్ సెక్రటరీ రావి సురేశ్‌బాబు అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో మద్దూరులో ఆదివారం వృద్ధులకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేశ్‌బాబు మాట్లాడుతూ, 26 ఏళ్లుగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు వై. మదన్ మోహన్, నాయకులు వెంకటేశ్వరరావు, నరసింహారావు, సుబ్బారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొని సేవలందించారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న సురేశ్‌బాబు



సీఎం చంద్రబాబుకు తన కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను అందజేస్తున్న కృష్ణాజిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగుమోతు రాజా

సీఎం చంద్రబాబుకు వివాహ ఆహ్వానం

ఆహ్వానపత్రికను అందజేసిన ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగుమోతు రాజా

ఆటోనగర్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగుమోతు రాజా తన కుమార్తె వివాహ ఆహ్వానపత్రికను సీఎం చంద్రబాబుకు కుటుంబసభ్యులతో కలిసి అందజేశారు. తన ఏకైక కుమార్తె వివాహానికి తప్పక హాజరుకావాలని తాను కోరగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని రాజా చెప్పారు. ఆయన వెంట టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యుడు కంభంపాటి రామ్మోహనరావు, పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గుమ్మడి వెంకట గురుప్రసాద్ ఉన్నారు.

కడకొల్లు వాకర్స్ అధ్యక్షుడిగా యాదిరెడ్డి

ఉయ్యూరు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : కడవకొల్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా యాదిరెడ్డి రామకృష్ణప్రసాద్, ఊదర రామకృష్ణ ఎన్నికయ్యారు. వడ్డే బసరాజ్యం కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం జరిగిన అసోసియేషన్ సభ్యుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎన్టీఆర్ రాజకీయ చరిత్ర ఒక మైలురాయి

ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్‌లో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండాలి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో నూతన రాజకీయ పార్టీని స్థాపించి తొమ్మిది నెలలకాలంలోనే అధికారాన్ని చేపట్టిన అన్న ఎన్టీఆర్ చరిత్ర ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందడం తెలుగువారికి గర్వకారణమని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, 1984లో డిల్లీ స్థాయిలో జరిగిన కుట్రను ఎదుర్కొని ప్రజాస్వామ్య ఉద్యమాన్ని ఎంచుకొని ప్రభుత్వాన్ని నిలబెట్టిన సజీవ సాక్ష్యం ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అటువంటి చరిత్రను భావి తరాలకు తెలిపేలా రచించిన పుస్తకాన్ని మంగళవారం పోరంకిలో ఆవిష్కరించడం తమ అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. కార్యక్రమానికి హాజరు కానున్న వారికి పోరంకి టీడీపీ కార్యాలయంలో వీఐపీ పాసులు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణకు కమిటీ

ప్రసాదంపాడు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): విజయవాడ రూరల్ మండలంలోని ప్రభుత్వ భూములను పరిరక్షించాలని, భూముల ఆక్రమణలపై సమగ్ర విచారణ జరపాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గత నెలలో నిర్వహించిన డిస్టిక్ రివ్యూ మీటింగ్‌లో జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ లక్ష్మీశ విజయవాడ ఆర్డీవో, ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ అధికారి, విజయవాడ రూరల్ మండల తహసీల్దార్, ఎంపీడీవో, గ్రామ పంచాయతీ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ విజయవాడ రూరల్ మండల పరిధిలోని 9 గ్రామాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అధికారుల దేనన్నారు. ఆక్రమణలను నిగ్గు తెల్చాలన్నారు. కామన్ సైట్లను సైతం ఆక్రమించి క్రయ విక్రయాలు చేస్తూ అక్రమంగా నగదు గడిస్తున్నారని ఆరోపించారు.



జిల్లా ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థి వడ్డే సంజయ్ లక్ష్మణ్‌రాజును అభినందిస్తున్న కళాశాల ప్రతినిధులు

అండర్-19 జిల్లా ఫుట్‌బాల్ జట్టుకు

నారాయణ కళాశాల విద్యార్థి ఎంపిక

పెనమలూరు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం విజయవాడ ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో జరిగిన అండర్-19 ఫుట్‌బాల్ జిల్లాస్థాయి జట్ల ఎంపికల్లో కానూరు నారాయణ కళాశాల విద్యార్థి వడ్డే సంజయ్ లక్ష్మణ్‌రాజు కృష్ణాజిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. త్వరలో కర్నూలులో జరగనున్న అంతరజిల్లా ఫుట్‌బాల్ పోటీలకు కృష్ణాజిల్లా జట్టు తరఫున ఆడనున్నాడు. కర్నూలులో జరగబోయే ఫైనల్లో అర్హత సాధించిన జట్టు నుంచి నలుగురు క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేయనున్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన లక్ష్మణ్‌రాజును నారాయణ సంస్థల డీజీఎం జాగర్లమూడి రవిశంకర్, డీన్ శ్రీరాంచంద్ చౌదరి, ఏజీఎం రాజశేఖర్, ప్రిన్సిపాళ్లు పీఎస్సార్, అంజిబాబు, జితేంద్ర, ఏవోలు అభినందించారు.



లైబ్రేరియన్ నాగరాజుకు పుస్తకాలు అందజేస్తున్న ఎస్సై శ్రీధర్

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

గన్నవరం, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతకు ఉపయోగపడే విలువైన పుస్తకాలను గ్రంథాలయానికి అందజేయటం అభినందనీయమని అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నర్రా సీతారామారావు అన్నారు. స్థానిక గ్రేడ్-1 గ్రంథాలయానికి రూ.11వేలు విలువ చేసే పోటీ పరీక్షల పుస్తకాలను ఆదివారం ఎస్సై శ్రీధర్ లైబ్రేరియన్ కె.నాగరాజుకు అందజేశారు. ఎస్సై శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే ఉన్నత స్థితికి ఎదుగుతారన్నారు. తాను చిన్ననాటి నుంచి గ్రంథాలయాలకు వెళ్ళి చదువుకుని ఈ స్థితికి వచ్చినట్లు చెప్పారు. రోటరీయన్‌లు, గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సైను దుశ్శాలువ, పూలమాల, బొకేలతో ఘనంగా సత్కరించారు. సీనియర్ రోటేరియన్ జాస్తి విజయ భూషణ్‌కుమార్, అధ్యక్షులు జీవి రవిబాబు, చిమట రామారావు, గన్నే వెంకట్రావు, జి.సురేష్‌బాబు పాల్గొన్నారు.

బాపులపాడు మండల సమావేశం రేపు

హనుమాన్‌జంక్షన్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల సమావేశం ఈ నెల 16న ఉదయం మండల కార్యాలయంలో ఎంపీపీ వై.నగేష్ అధ్యక్షతన నిర్వహించనున్నట్టు ఎంపీడీవో కె.జోగేశ్వరరావు ఆదివారం ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ సభ్యులతో పాటు సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.



ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో 1975-1978 బ్యాచ్ డిగ్రీ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఉయ్యూరు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాలలో ఆదివారం పూర్వవిదార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1975-1978 డిగ్రీ చదివిన వారు ఎక్కడెక్కడో నివసిస్తూ వివిధ ఉద్యోగాలు, వ్యాపారాల్లో స్థిరపడి 50 ఏళ్ల తరువాత చదువుకున్న కళాశాలకు చేరుకుని విద్యాభ్యాసం నాటి మధుర జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ వయస్సును కూడా లెక్కచేయకుండా ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. కళాశాల విద్యార్థులకు క్రికెట్, బ్యాడ్మింటన్, ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విశ్రాంత అధ్యాప కుడు ఆర్‌వీఎల్ నారాయణ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా కళాశాల కన్వీనర్ తాతినేని శ్రీహరిరావు విచ్చేసి పూర్వ విద్యార్థులను అభినందించారు. సిద్ధార్థ అకడమిక్ ఆఫీసర్ ఎల్.కృష్ణ మోహన్, ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్‌కుమార్, ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డి, డిగ్రీకళాశాల విశ్రాంత ప్రినిపాల్ బాలభాస్కరరావు, వెంకటరాయుడు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

దిక్సూచి

బ్యాంక్ ఉద్యోగాలు



మేనేజ్‌మెంట్, కామర్స్ విద్యార్థుల కోసం ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ(ఇగ్నో) కొన్ని ఉచిత కోర్సులను అందిస్తోంది. కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని 'స్వయం' (https://swayam.gov.in) - పోర్టల్‌లో ఈ కోర్సుల పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. అలాగే ఎన్‌రోల్ కావచ్చు.

మేనేజ్‌మెంట్ విద్యార్థుల కోసం 'ఇగ్నో' ఉచిత కోర్సులు

ఫైనాన్షియల్ అకౌంటింగ్: అకౌంటింగ్, అకౌంటింగ్ ప్రాసెస్, ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ ప్రిపరేషన్, అండర్ స్టాండింగ్, ఇంటర్‌ప్రిటేషన్ ఆఫ్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ తదితరాలను ప్రొఫెసర్ సునీల్ కుమార్ బోధిస్తారు. మొత్తం 16 వారాల కోర్సు. 2025 డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహిస్తారు.

బిజినెస్ ఆర్గనైజేషన్ అండ్ మేనేజ్‌మెంట్: బిజినెస్ అండ్ బిజినెస్ ఎంట్రప్రైజెస్‌పై ఉంటుంది. ప్రొఫెసర్ నావెల్ కిశోర్, అతని టీమ్ దీనిని బోధిస్తారు. 16 వారాల కోర్సు. పరీక్షలు 2025 డిసెంబర్‌లో నిర్వహిస్తారు.

బిజినెస్ లా: సోషల్, డొమెస్టిక్, మోరల్, రిలీజియస్, కమర్షియల్‌కి సంబంధించిన అగ్రిమెంట్స్ మొదలైన వాటిపై కోర్సు ఉంటుంది. 16 వారాల కోర్సు. పరీక్షలు డిసెంబర్ రెండో వారంలో ఉంటాయి. ప్రొఫెసర్ డా.మధులిక సారికర్ బోధిస్తారు.

ఇన్‌కంటాక్స్ లా అండ్ ప్రాక్టీస్: ఇన్‌కంటాక్స్ చట్టాలు, ప్రాక్టీస్ పట్ల విద్యార్థులకు అవగాహన పెంచడం కోసం ఉద్దేశించిన 15 వారాల కోర్సు ఇది. డిసెంబర్ రెండో వారంలో పరీక్షలు నిర్వహిస్తారు.

ప్రిన్స్‌పల్స్ ఆఫ్ మార్కెటింగ్: ఏ వ్యాపారంలోనైనా మార్కెటింగ్ రోల్‌ను అర్థం చేసుకోవడం, తదితరాలపై ఏర్పాటు చేసిన కోర్సు ఇది. ప్రొఫెసర్ డాక్టర్ అనుప్రియా పాండే దీనిని బోధిస్తారు. 16 వారాలో కోర్సు. డిసెంబర్ రెండో వారంలో పరీక్షలు నిర్వహిస్తారు.

బిజినెస్ కమ్యూనికేషన్: బిజినెస్ కమ్యూనికేషన్ ఎలా జరుగుతుంది, మీటింగ్స్, బిజినెస్ డీలింగ్స్, క్లయింట్ ప్రజంటేషన్ తదితరాలన్నీ ఇందులో బోధిస్తారు. ప్రొఫెసర్ డాక్టర్ రశ్మీ బన్సాల్ దీనిని బోధిస్తారు. మొత్తం 12 వారాల కోర్సు. పరీక్షలు 2025 డిసెంబర్‌లో ఉంటాయి.

ఫైనాన్షియల్ లిటరసీ: ఫైనాన్స్‌లో కెరీర్ ఎంచుకోవాలనుకునే వారికి ఉద్దేశించిన కోర్సు ఇది. భారత దేశంలో ఫైనాన్షియల్ సెక్టార్‌లో పేరొందిన వారు బోధిస్తారు.

ఎంట్రప్రెన్యూర్ స్కిల్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్ స్ట్రాటజీస్: కోర్సు వ్యవధి 12 వారాలు. ఎంట్రప్రెన్యూర్‌షిప్ ఫండమెంటల్స్, డిజిటల్ మార్కెటింగ్ స్ట్రాటజీస్ తదితరాలపై కోర్సు ఉంటుంది. ఎంట్రప్రెన్యూర్స్ కావాలనుకునే వారిని, కాలేజ్ లెర్నర్స్, చిన్న బిజినెస్ వారిని ఉద్దేశించి తయారు చేశారు. వారికి ప్రాక్టికల్ నాలెడ్జ్ కల్పిస్తారు.

ఎస్‌బీఐలో మేనేజర్లు

ఖాళీలు 122

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెగ్యులర్ ప్రాతిపదికన 122 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

- మేనేజర్(క్రెడిట్ అనలిస్ట్): **63 పోస్టులు**
- మేనేజర్(ప్రొడక్ట్స్-డిజిటల్ ప్లాట్‌ఫామ్స్): **34 పోస్టులు**
- డిప్యూటీ మేనేజర్(ప్రొడక్ట్స్ డిజిటల్ ప్లాట్‌ఫామ్స్): **25 పోస్టులు**

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ/ ఎంబీఏ/పీజీడీబీఏ/ పీజీడీబీఎం/ సీఏ/సీఎఫ్ఏ/ఐసీడబ్ల్యూఏ/ బీఈ/బీటెక్ తోపాటు పని అనుభవం ఉండాలి.

వయస్సు: మేనేజర్‌కు 28-35 ఏళ్లు, డిప్యూటీ మేనేజర్‌కు 25-32 ఏళ్లు, మేనేజర్ క్రెడిట్ అనలిస్ట్ 25-35 ఏళ్ల మధ్యలో ఉండాలి.

చివరి తేదీ: 2025 అక్టోబర్ 2

వెబ్‌సైట్: https://sbi.bank.in/

ఐఓబీలో స్పెషలిస్ట్ ఆఫీసర్లు

ఖాళీలు 127

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్(ఐఓబీ)లో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న స్పెషలిస్ట్ ఆఫీసర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడింది.

అర్హత: డిగ్రీ/బీఆర్క్/బీటెక్/బీఈ, ఎంఎస్సీ/ ఎంఈ/ ఎంటెక్ ఎంబీఏ/పీజీడీబీఏ/పీజీడీఎమ్ పాసై ఉండాలి.

వయస్సు: 2025 సెప్టెంబర్ 1 నాటికి పోస్టులను అనుసరించి 25 నుంచి 40 ఏళ్ల మధ్యలో ఉండాలి. రిజర్వేషన్లను అనుసరించి వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా జరుగుతుంది.

చివరి తేదీ: 2025 అక్టోబర్ 3

వెబ్‌సైట్: www.iob.bank.in/Careers



ఆర్‌బీఐలో గ్రేడ్-బీ ఆఫీసర్లు

ఖాళీలు 120

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 120 ఆఫీసర్ గ్రేడ్-బీ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది.

- ఆఫీసర్స్ గ్రేడ్ బీ(జనరల్ కేడర్): 83
- ఆఫీసర్స్ గ్రేడ్-బీ(డీఈపీఆర్ కేడర్): 17
- ఆఫీసర్స్ గ్రేడ్-బీ(డీఎస్ఐఎమ్ కేడర్): 29

అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ పాసై ఉండాలి. పని అనుభవం కూడా ఉండాలి.

వయస్సు: 2025 సెప్టెంబర్ 1 నాటికి 21 నుంచి 30 సంవత్సరాల మధ్యలో ఉండాలి.

ఎంపిక విధానం: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా

చివరి తేదీ: 2025 సెప్టెంబర్ 30

వెబ్‌సైట్: https://opportunities.rbi.org.in/



స్కూలు టీచర్ల కోసం మద్రాసు ఐఐటీ ఫ్రీ ఏఐ కోర్సులు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ప్రతీ రంగాన్ని రీషేపింగ్ చేసింది. దీనికి అతీతమైన రంగం అంటూ ఇప్పుడు లేదు. దీనికి ఎడ్యుకేషన్ మినహాయింపు ఏమీ కాదు. లెర్నింగ్ ప్రక్రియను ఏఐ పూర్తిగా మార్చేసింది. ఈ ప్రక్రియను ఎవరైతే తరగతి గది వరకు తీసుకెళ్లగలరో వారే భవిష్యత్తులో విజయవంతమైన ఉపాధ్యాయులుగా నిలబడగలుగుతారు. దేశానికి అలాంటి టీచర్లను తయారు చేయడం కోసం మద్రాస్ ఐఐటీ ఒక ప్రోగ్రామ్‌ను రూపొందించింది. కిండర్ గార్టెన్ మొదలుకుని ఇంటర్ వరకు దేశవ్యాప్తంగా ఉన్న స్కూలు టీచర్ల కోసం 'ఏఐ ఫర్ ఎడ్యుకేటర్స్' పేరుతో ఉచిత ఆన్‌లైన్ కోర్సులను ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వ స్వయం పోర్టల్ ద్వారా ఈ కోర్సులు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. గతంలో 'ఏఐ ఇన్ ఫిజిక్స్', 'ఏఐ ఇన్ కెమిస్ట్రీ', 'ఏఐ ఇన్ అకౌంటింగ్', 'క్రికెట్ అనాలిసిస్ విత్ ఏఐ', పైథాన్ ద్వారా ఏఐ/ఎంఎల్ కోర్సులను తెచ్చింది.

- 'ఏఐ ఫర్ ఎడ్యుకేటర్స్' కోర్సు కాలవ్యవధి 25 నుంచి 45 గంటలు. ఇది పూర్తిగా ఉచితం. దీనిలో సర్టిఫికెట్ కావాలనుకునే వ్యక్తులు నామ మాత్రపు ఫీజు చెల్లించి, ఎంపిక చేసిన కేంద్రాల్లో పరీక్ష రాయాలి. సర్టిఫికెట్ వద్దు అనుకునేవారు ఆన్‌లైన్ కోచింగ్‌తోనే ఆపేయవచ్చు.
- ఏఐ అవగాహన పెంచుకోవాలనుకునేవారు, ఏఐతో తమ బోధన ప్రమాణాలు పెంచుకోవాలనుకునేవారు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికి ఎలాంటి ఏఐ, కోడింగ్ అనుభవం అవసరం లేదు. డిజిటల్ లిటరసీ ఉంటే చాలు అని చెబుతున్నారు మద్రాస్ ఐఐటీ డైరెక్టర్ వి.కామకోటి. ఆర్ట్స్, కామర్స్, సైన్స్ ఇలా అన్ని రంగాల వారికీ ఉపయోగ పడేలా ఈ కోర్సును డిజైన్ చేశారు. 2025 అక్టోబర్ 10లోపు దీనికి దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: swayamplus.swayam2.ac.in/aiforallcourses

SCHOLARSHIP ALERT

JK Tyre Shiksha Sarthi Scholarship Program

Description: JK Tyre & Industries Limited invites applications from daughters of heavy vehicle drivers who are pursuing general or professional undergraduate or diploma courses and reside in select locations.

Eligibility: Open to female students who are HMV Driver's daughters and are enrolled in general or professional undergraduate or diploma courses.

- Applicants must have secured a minimum of 55% marks in their previous academic year.
- Annual family income must be less than or equal to 5,00,000.
- Applicants must be residents of Rajasthan, Madhya Pradesh, Uttarakhand, Karnataka, and Tamil Nadu.
- Children of employees of JK Tyre and Buddy4Study are not eligible to apply.

Prizes & Rewards: Annual Fixed Scholarship Details:

- Professional Undergraduate Courses: INR 25,000
- General Undergraduate Courses: INR 15,000
- Diploma Courses: INR 15,000

Last Date to Apply: 06-10-2025 ***Application mode:*** Online Application only

Short Url: www.b4s.in/aj/JKTS3

OakNorth STEM Scholarship Programme

Description: The OakNorth STEM Scholarship Programme is an initiative by OakNorth aimed at supporting underprivileged women aspiring to pursue a degree in STEM (Science, Technology, Engineering, Mathematics). This scholarship is available to female students from Haryana, Uttarakhand, and Bihar who have completed their Class 12 and are currently enrolled in a STEM-related undergraduate program (any year) at government colleges or universities.

Eligibility: The scholarship is available to students who are residents of Haryana, Uttarakhand, and Bihar.

- Only female applicants are eligible for consideration.
- Applicants should be enrolled in an undergraduate STEM program (Science, Technology, Engineering, Mathematics) at government universities or colleges in India, regardless of the year of study.
- Candidates must have secured an aggregate of 75% or more in their Class 12 (or equivalent) exam, with at least 65% in the previous class/semester/year (if applicable).
- The annual family income of the applicant should not exceed 3 lakhs.
- Children of Buddy4Study and OakNorth employees are not eligible to apply.

Prizes & Rewards: 30,000 (fixed amount) ***Last Date to Apply:*** 30-09-2025

Application mode: Online applications only

Short Url: www.b4s.in/aj/ONSS4

buddy4study.com

చిత్రజ్యోతి

SINCE 1965



దసరాకు ఇడ్లీకొట్టు

ధనుశ్ హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ఇడ్లీ కొట్టు'. డాన్ పిక్చర్స్, వండర్‌బార్ ఫిల్మ్స్ బేనర్‌పై ఆకాశ్ భాస్కరన్, ధనుశ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఇది ధనుశ్ దర్శకత్వం వహిస్తోన్న నాలుగో చిత్రం కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. దసరా సందర్భంగా తెలుగు, తమిళ్‌లో అక్టోబరు 1న విడుదలవుతోందీ చిత్రం. తెలుగులో వేదక్షర మూవీస్ బ్యానర్‌పై నిర్మాత చింతపల్లి రామారావు విడుదల చేస్తున్నారు. సత్యరాజ్, అరుణ్ విజయ్, నిత్యా మీనన్, షాలినీ పాండే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎడిటర్: జీకే ప్రసన్న, డీఓపీ: కిరణ్‌కౌశిక్, సంగీతం: జీవి ప్రకాశ్‌కుమార్.



'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ పూర్తి

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న సినిమా 'ఉస్తాద్ భగత్ సింగ్'. శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. 'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తర్వాత పవన్ కల్యాణ్- హరీష్ శంకర్ కలయికలో వస్తున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై అభిమానుల్లో అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తాజాగా చిత్రబృందం భారీ షెడ్యూల్‌ను విజయవంతంగా ముగించింది. పవన్ కల్యాణ్ కూడా తన భాగం చిత్రీకరణను పూర్తి చేశారు. త్వరలోనే నిర్మాణాంతర కార్యక్రమాలు మొదలు పెట్టనున్నట్లు చిత్రబృందం పేర్కొంది.

మరో పాట సిద్ధం



పవన్ కల్యాణ్ కథానాయకుడిగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఓజీ'. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బేనర్‌పై డీవీవీ దానయ్య నిర్మించారు. సినిమా ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన 'గన్స్ అండ్ రోజెస్' గీతాన్ని నేడు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం పేర్కొంది. తమన్ సంగీతం అందించారు. ఈ సందర్భంగా చిత్రబృందం విడుదల చేసిన స్పెషల్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది.

ఊర్వశీ రౌతేలాకు ఈడీ సమన్లు



బెట్టింగ్ యాప్స్ కేసులో భాగంగా బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమన్లు జారీ చేసింది. '1 ఎక్స్ బెట్' అనే బెట్టింగ్ యాప్ కేసుకు సంబంధించి ఈడీ మంగళవారం ఊర్వశీని విచారించనుంది. నేడు నటి, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మిమి చక్రవర్తి కూడా ఇదే యాప్ కేసు విషయంలో ఈడీ విచారణకు హాజరు కానుంది. కాగా, ఇప్పటికే ఈ కేసు విషయంలో పలువురు సెలబ్రిటీలను ఈడీ విచారించింది.

అలాంటి పాటలు రాయడం చాలా కష్టం



శ్రీమణి

నాగచైతన్య నటించిన '100% లవ్' చిత్రంతో గీతరచయితగా టాలీవుడ్‌లో అడుగుపెట్టారు శ్రీమణి. ఆ తర్వాత వరుస చిత్రాలలో ఆయన రాసిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రస్తుతం 'ఆకాశంలో ఒక తార', 'సంబరాల యేటి గట్టు', 'ఇండియా హౌస్' చిత్రాలకు గీతాలు రాస్తున్న శ్రీమణి, తాజాగా మీడియాతో ముచ్చటించారు. 'అత్తారింటికి దారేది'లో పవన్‌కల్యాణ్ కోసం రాసిన 'ఆరడుగుల బుల్లెట్టు' సాంగ్ నా కెరీర్‌కు ఎంతగానో దోహదపడింది. నాకు కావాల్సిన బ్రేక్‌ఇచ్చింది. 'ఎమ్‌సీఏ'లో 'ఎక్కడ ఎక్కడ' పాట వల్ల ప్రేమ పాటలకు ఎక్కువగా రాసే అవకాశం దక్కింది. ఒకప్పుడు పాట ప్రేక్షకులకు చేరువ కావడానికి కొంత సమయం పట్టేది. కానీ ఇప్పుడున్న సోషల్ మీడియా ట్రెండ్ పుణ్యమా అని విన్న వెంటనే నచ్చేయాలి. అలాంటి పాటలు రాయడం గీత రచయితలకు చాలా కష్టం. అయినా ఆ సవాల్‌ను స్వీకరించి పాటను పదేళ్ల పాటు గుర్తుపెట్టుకునేలా రాస్తున్నాం. దర్శకుడు సుకుమార్ నేను ఆరాధించే వ్యక్తుల్లో ఒకరు. 'గీత గోవిందం'లో నేను రాసిన 'వచ్చిందమ్మా' పాట విని ఆయన అభినందించడం చాలా గొప్పగా అనిపించింది. అలాగే దివంగత గేయరచయిత, సిరివెన్నెల సీతారామశాస్త్రి గారు 'మహర్షి' పాట విని బాగా రాశావని ప్రశంసించడం మరిచిపోలేని అనుభూతి' అని చెప్పారు.

వినోదంతో పాటు ఆలోచింపజేస్తుంది

- రామాంజనేయులు జవ్వాజి



"భద్రకాళి' లాంటి పొలిటికల్ థ్రిల్లర్ ఇప్పటివరకూ రాలేదు. ఈ సినిమాలో మంచి వినోదంతో పాటు ప్రేక్షకులను ఆలోచింపజేసే అంశాలూ ఉన్నాయి. ఇందులో విజయ్ ఆంటోనీ పాత్ర చిత్రణ నవ్యపంథాలో ఉంటుంది' అని నిర్మాత రామాంజనేయులు జవ్వాజి అన్నారు. విజయ్ ఆంటోని కథానాయకుడిగా అరుణ్ ప్రభు దర్శకత్వం వహించిన చిత్రమిది. సర్వంత్‌రామ్ క్రియేషన్స్ బేనర్‌పై రామాంజనేయులు నిర్మించారు. ఈ నెల 19న ఈ చిత్రం విడుదలవుతోన్న సందర్భంగా ఆయన మీడియాతో ముచ్చటించారు.

- విజయ్ ఆంటోనీతో కలసి వరుస చిత్రాలు ప్లాన్ చేశాం. మా కాంబినేషన్‌లో వచ్చిన 'మార్గన్' చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. దానికి మించిన విజయాన్ని ఈ సినిమా అందుకుంటుందని భావిస్తున్నాం. అరుణ్ ప్రభు చెప్పిన లైన్ ఆకట్టుకుంది. ఆయన విజన్ వల్లే సినిమా బాగా వచ్చింది. సమకాలీన సమాజంలో చర్చనీయాంశంగా మారిన ఓ ముఖ్యమైన పాయింట్‌ను తీసుకొని ఆయన కథ రాసుకున్నారు. వాణిజ్య అంశాలకి, సామాజిక అంశాలను కలిపి సినిమా తీయడంలో ఆయనకు ఆయనే సాటి. సినిమా మొదలైన రెండు నిమిషాల్లోనే ప్రేక్షకులు కథలో లీనమైపోతారు. ఆరంభం నుంచి ముగింపు వరకూ ఎక్కడా బోర్ కొట్టదు. ప్రతి సన్నివేశం మనసులో నిలిచిపోయేలా ఉంటుంది.
- 'భద్రకాళి' విజయ్ ఆంటోనికి 25వ సినిమా. మంచి బడ్జెట్‌తో అన్ని హంగులతో తెరకెక్కించాం. విజయ్ పాత్ర సహజత్వానికి దగ్గరగా ఉంటుంది. ప్రస్తుతం తమిళం, మలయాళంలోనూ మా బేనర్‌పై సినిమాలు చేస్తున్నాం. తెలుగులో సత్యదేవ్‌తో 'ఫుల్ బాటిల్', తమిళంలో 'బిచ్చగాడు' దర్శకుడు శశితో విజయ్ ఆంటోని హీరోగా ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నాను.

ఆ టైటిల్ మాకే సొంతం



'అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ' పేరుతో వీఎస్ఆర్ ఫిల్మ్స్ సంస్థ బయోపిక్‌ను నిర్మిస్తోంది. దీనికి అచ్చర్ల రాజుబాబు దర్శకత్వం వహిస్తున్నారు ఏఆర్‌టీ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. త్వరలో రెగ్యులర్ షూటింగ్‌ని కూడా ప్రారంభించబోతున్నారు. ప్రస్తుతం నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక జరుగుతోంది. 'అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ' టైటిల్ హక్కులు తమకే సొంతమని, ఫిల్మ్ ఛాంబర్‌లో రిజిస్టర్ చేయించామని వీఎస్ఆర్ ఫిల్మ్స్ సంస్థ పేర్కొంది. మరోవైపు ఎలాంటి టైటిల్ రిజిస్ట్రేషన్ లేకుండానే 'ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ' పేరుతో రవి నారాయణ్ దర్శకత్వంలో ఉషారాణి మూవీస్ బేనర్‌పై వల్లూరి రాంబాబు నిర్మిస్తున్నారని వీఎస్ఆర్ ఫిల్మ్స్ ఆరోపించింది. 'రవి నారాయణ్ గతేడాది టైటిల్ ఇవ్వమని అడిగారు. మేము ఇవ్వడం కుదరదు అని తేల్చి చెప్పాం. అయినా కూడా మా అనుమతి లేకుండానే సినిమా షూటింగ్ చేస్తున్నారు. చట్టపరంగా వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటాం' అని వీఎస్ఆర్ ఫిల్మ్స్ సంస్థ తెలిపింది.

సినిమా విడుదలకు అనుమతివ్వలేదు



పాకిస్థాన్ నటుడు ఫవాద్ ఖాన్, బాలీవుడ్ నటి వాణి కపూర్ ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రం 'అబీర్ గులాల్'. అయితే ఈనెల 26న సినిమా ఇండియాలో విడుదల కానున్నదనే వార్తలు కొద్ది రోజులుగా బీటౌన్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. తాజాగా ఈ వార్తలు అవాస్తవమని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పీఐబీ) పేర్కొంది. ఈ సినిమా విడుదలకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేసింది. నిజానికి సినిమా ఈ ఏడాది మే 9న ఇండియాలో విడుదల కావాల్సి ఉంది. అయితే ఏప్రిల్ 22న పెహెల్గాంలో జరిగిన ఉగ్రదాడి అనంతరం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో విడుదల నిలిచిపోయింది. కాగా, భారతదేశం మినహా ప్రపంచ వ్యాప్తంగా ఈనెల 12న సినిమా విడుదలైంది.

కదిలించే సన్నివేశాలతో...



బి గణేశ్, బద్దెల శ్రీనివాస్, నవ్యశ్రీ ప్రధాన పాత్రధారులుగా బీకేఎస్ తెరకెక్కిస్తున్న చిత్రం 'ప్రేమతో దెయ్యం'. బి కుమారస్వామి నిర్మించారు. తాజాగా చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ 'ఇదో విభిన్న తరహా చిత్రం. ఇందులోని సన్నివేశాలు ప్రేక్షకులను కదిలించేలా ఉంటాయి' అని అన్నారు. ఈ చిత్రానికి ఎడిటర్: డీఆర్ శ్యామ్‌కుమార్, సినిమాటోగ్రాఫర్: శేఖర్, సంగీతం: సీహెచ్ అమ్మ పాండు.

ఆద్యంతం ఉత్కంఠభరితం



సూపర్ రాజా కథానాయకుడిగా నటిస్తూ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రానికి 'ఇలాంటి సినిమా మీరెప్పుడూ చూసుండరు' అనే టైటిల్‌ను ఖరారు చేసి, ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా చిత్రబృందం నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సూపర్‌రాజా మాటాడుతూ 'సహజత్వానికి దగ్గరగా ఉండే కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కించాను. ప్రతి ఒక్కరి జీవితానికి దగ్గరగా ఉంటుంది. ఇప్పటివరకూ తెలుగులో రాని విభిన్న కథ, కథనాలతో సినిమాను రూపొందించాం. థ్రిల్లింగ్ అంశాలతో ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది' అని చెప్పారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	140 , 149, 160
చికెన్ విత్ స్కిన్	268
చికెన్ స్కిన్‌లెస్	278

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 545

ఘనంగా కొండాలమ్మకు పొంగళ్లు

గుడ్లవల్లేరు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : వేమవరం కొండాలమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం 20 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. ఆలయ పాకశాలలో భక్తులు పాలపొంగళ్లు తయారు చేసి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం అమ్మవారికి పొంగళ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకొన్నారు. గుడ్లవల్లేరు ఎస్సై ఎన్‌వీవీ సత్యనారాయణ కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం సత్కరించి అమ్మవారి ప్రసాదం చిత్రపటాలను ఆలయ అర్చకుడు శివసంతోష్ శర్మ బహూకరించారు.



పాలపొంగళ్లతో మహిళలు

నిరుపయోగంగా ఆర్వో ప్లాంట్లు

- శిథిలావస్థకు చేరిన ఆర్వో ప్లాంట్లు
- మరమ్మతులకు నోచుకోని వైనం
- పట్టించుకోని అధికారులు

(ఆంధ్రజ్యోతి - గుడివాడ రూరల్): చిరుచింతలలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లు నిరుపయోగంగా మారాయి. గత ప్రభుత్వ హయాంలో నాడు - నేడు పథకంలో భాగంగా లక్షలాది రూపాయలు వెచ్చించి ఆర్వో ప్లాంట్‌లను ఏర్పాటు చేశారు. కంపెనీవారు, నిర్వాహకులు బిగించిన కొన్ని రోజులకే అవి పాడైపోయాయి. ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరాయి. పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరమ్మతులు చేయించుకోవాలన్నా వేలతో కూడుకున్న పని కావటంతో మరమ్మతులు చేయించలేకపోతున్నారు. విద్యార్థులకు తాగునీటి అవసరం కోసం ఆర్వో ప్లాంట్‌ను ఘనంగా ఏర్పాటు చేయటమే కానీ, వాటి మెయింటెన్స్ గాలికి వదిలేయటంతో అవి నిరుపయోగంగా ఉన్నాయి. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా సమాధానం చెప్పని పరిస్థితి నెలకొంది. ఆర్వో ప్లాంట్ నిరుపయోగంగా ఉండి విద్యార్థులకు స్థలభావం ఏర్పడుతుంది. అధికారులు స్పందించి ఆర్వో ప్లాంట్లు సరి చేసి స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందించాలని కోరారు.

ఆర్వో ప్లాంటుకు మరమ్మతులు చేయిస్తాం

నాడు - నేడు పథకం కింద ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. మరమ్మతుల నిమిత్తం ఎంత ఖర్చు అవుతుందో తదితర విషయాలు అడిగి నివేదికలను ఉన్నతాధికారులకు పంపిస్తాం.

రజని , ఎంఈవో



చిరుచింతలలో నిరుపయోగంగా ఉన్న ఆర్వో ప్లాంట్లు



పుట్టగుంటలో గ్రామస్థులతో మాట్లాడుతున్న బాలాజీ

పుట్టగుంట, అరిపిరాల గ్రామాల్లో కలెక్టర్ పర్యటన

నందివాడ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలో యూరియా సొసైటీల ద్వారా ఏ విధంగా అందుతుందనే విషయంపై ఆదివారం పుట్టగుంట గ్రామ రైతులను కలెక్టర్ డీకే.బాలాజీని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ ద్వారా బాగానే యూరియా అందిందని, ఎటువంటి ఇబ్బందులు పడలేదని రైతులు తెలిపారు. అనంతరం అరిపిరాల చేపల చెరువులను పరిశీలించారు. వివిధ అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గురుమూర్తి రెడ్డి, ఆర్ఐ గణేష్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



పూర్ణచంద్రరావును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

హిందీ నేర్చుకోవడం అవసరం

పమిడిముక్కల : హిందీ భాష నేర్చుకోవడం ఎంతో అవసరమని దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఉపాధ్యక్షుడు కె.పూర్ణచంద్రరావు అన్నారు. హిందీ దివస్‌ను పురస్కరించుకుని పమిడిముక్కల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని హిందీ భాష నేర్చుకోవలసిన ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు . కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల హెచ్‌ఎం యలమంచిలి దుర్గాభవాని మాట్లాడుతూ హిందీ భాష నేర్చుకోవడం వల్ల ఉన్నత విద్య నిమిత్తం ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు ఉపయోగ పడుతుందన్నారు. ఎంఈవో -2 ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీల సమావేశానికి ఎమ్మెల్యే వెనిగండ్లకు ఆహ్వానం

గుడివాడ : విజయవాడలోని ఎస్‌ఎస్‌ కల్యాణ మండపంలో ఈ నెల 21వ తేదీన జరిగే ఉమ్మడి కృష్ణా జిల్లా మూడు ఫెడరేషన్‌లలోని ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యుల సమావేశంలో పాల్గొనాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రామును జేఏసీ నాయకులు ఆహ్వానించారు. ఆదివారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వగృహంలో ఆర్‌ఎంపీ, పీఎంపీల జేఏసీ ఆధ్వర్యంలో ఆహ్వానపత్రికను అందజేశారు. జేఏసీ గౌరవాధ్యక్షుడు ప్రసాదరావు, ఆర్‌ఎంపీలు వెంకటేశ్వరరావు, సాగిరాజు ఉదయభాస్కరరాజు, పాల్గొన్నారు.

విఘ్నేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం

గుడివాడ, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి) : పట్టణంలో వాడవాడలా శ్రీగణపతి నవరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహించారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఆదివారం స్థానిక మెయిన్‌రోడ్డులోని శ్రీవిఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో, గౌరీశంకరపురంలో అక్షయ ఫ్రెండ్స్ సర్కిల్, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి ఇంటర్నేషనల్ పరివార్‌ల ఆధ్వర్యంలో మహా అన్నసమారాధన నిర్వహించారు. 31వ వార్డు రైల్వేస్టేషన్ రోడ్డులో శ్రీవినాయక భక్తబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసమారాధనలను ఎమ్మెల్యే వెనిగండ్ల ప్రారంభించారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జ్ శ్రీకాంత్, ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.



భక్తులకు భోజనాన్ని వడ్డిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల



దాత కుటుంబ సభ్యులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ అధికారి

దుర్గగుడి మూలనిధికి విరాళం

ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): దుర్గామల్లేశ్వర దేవస్థానం మూలనిధికి ఆదివారం గుడివాడకు చెందిన మోహన్‌రావు తరపున వారి కుటుంబ సభ్యులు రూ.1,00,000లు విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఉద్యోగులు వారిని అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్లి దర్శనం కల్పించారు. వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందచేశారు. అనంతరం అధికారులు దాత కుటుంబానికి అమ్మవారి చిత్రపటం, లడ్డూప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్



ద్వారకా తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద టీడీపీ నాయకులు

పమిడిముక్కల, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : సీఎం చంద్రబాబు అమలుజేస్తున్న సూపర్‌సిక్స్ పథకాలు సూపర్‌హిట్ కావడం పట్ల టీడీపీ నాయకుడు లింగమనేని బాబూరావు ఆధ్వర్యంలో లింగమనేని యూత్, పార్టీ నాయకులు ఆదివారం ద్వారకా తిరుమలలో వేంకటేశ్వరస్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గుబ్బల మంగమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి పూజలు చేశారు. బాబూరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్‌సిక్స్ సంక్షేమ పథకాలు సూపర్ హిట్ కావడం ఎంతో సంతోషకర మని, స్త్రీశక్తి పథకానికి మహిళలు నీరాజనాలు పలుకుతూ చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందాన్ని వ్యక్తంచేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ నాయకుడు మోపిదేవి శివనాగేశ్వరరావు, స్వామివారిని దర్శించుకున్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

గుడివాడ : మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణాజిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ పొట్లూరి వీరశేషగిరిరావు తల్లిదండ్రులు పొట్లూరి వెంకటరామయ్య, సావిత్రిలు, అత్తయ్య తమ్మారెడ్డి జయప్రదల జ్ఞాపకార్థం ఆదివారం స్థానిక కర్ల వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనవసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యావరణ కమిటీ అధ్యక్షుడు దండమూడి జయలక్ష్మీ, కార్యదర్శి నందమూరి పద్మజ, కోశాధికారి రాధాకృష్ణ, కార్యవర్గ సభ్యులు, వృద్ధాశ్రమం మేనేజర్ సుధాకర్‌లు పాల్గొన్నారు.



కళ్లజోళ్లను అందజేస్తున్న దివాకర్

ఉచితంగా కళ్లజోళ్ల పంపిణీ

పామర్రు,సెప్టెంబరు14(ఆంధ్రజ్యోతి): దివంగత రాజ్యసభసభ్యుడు, మాజీ మంత్రి నందమూరి హరికృష్ణ జయంతిని పురస్కరించుకుని నిమ్మకూరులో తిరుపతికి చెందిన కొప్పర్ల లక్ష్మీ చారిటబుల్ ఫౌండేషన్, ఎన్టీఆర్‌ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించిన కంటి వైద్యశిబిరంలో 91మందికి కళ్లజోళ్లు అవసరంగా గుర్తించారు. వారికి ఆదివారం గ్రామ ఉపసర్పంచ్ నందమూరి ప్రసాద్‌తో కలసి లక్ష్మి చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ దివాకర్ ఉచితంగా కళ్లజోళ్లను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ నేతలు కుదరవల్లి రఘురామయ్య, నిలిమా అఫ్టికల్స్ ప్రతినిధులు అడపా రామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై డ్రోన్ మంజూరు

గుడివాడ రూరల్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రామన్నపూడి ఆర్‌ఎస్‌కే సెంటర్లలో వెంకటేశ్వర కిసాన్ డ్రోన్ సీహెచ్‌సీ గ్రూపునకు రూ.10 లక్షల విలువైన డ్రోన్‌ను 80 శాతం సబ్సిడీపై మంజూరైనట్టు ఏడీఏ సూరపనేని కవిత ఆదివారం తెలిపారు. ఈ డ్రోన్‌ను లబ్ధిదారులకు రామన్నపూడి ఆర్‌ఎస్‌కే సెంటర్ పరిధిలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేతులమీదుగా 15వ తేదీ ఉదయం 11 గంటలకు అందజేస్తామని తెలిపారు. ఈ డ్రోన్ ఖరీదు రూ.9.80 లక్షలు, సబ్సిడీ రూ.7.84 లక్షలు కాగా, లబ్ధిదారుడు రూ.1.96 లక్షలు చెల్లించారని ఏడీఏ తెలిపారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో డ్రోన్ ప్రదర్శన నిర్వహించి లబ్ధిదారుడికి అందజేయనున్నామని ఏడీఏ తెలిపారు.

ఉత్సవ పందిరి రాట పూజా కార్యక్రమం

గుడివాడ : స్థానిక 30వ వార్డు, ధనియాలపేట కొత్త కాలనీలో శ్రీలక్ష్మీ కనకదుర్గ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉత్సవ పందిరి రాట ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించారు. కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జాడ నాగరాజు పాల్గొని పందిరిరాట పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

పామర్రు: విశ్వాసాన్ని పెంపొందింపజేసే క్రీస్తు బోధనలు సమస్త జనులకు అనుసరణీయం కావాలని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. మండల పరిధిలోని అడ్డాడలో ఆదివారం జరిగిన క్రీస్తురాయబారి క్రీస్తుమందిరం వార్షికోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభువైన క్రీస్తు బోధనలు సమాజంలో ప్రశాంతతను, ఐక్యతను పెంపొందించడానికి తోడ్పడతాయన్నారు. మరో ప్రార్థనా మందిరంలో జరిగిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు కాటూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ జయంతి వేడుకలు

కూచిపూడి: పెదముత్తేవి శ్రీకృష్ణాశ్రమంలో ఆదివారం ముముక్షు మహా పీఠాధిపతి ముత్తేవి గౌరవ కృష్ణ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ కృష్ణుని జన్మ నక్షత్రమైన రోహిణి నక్షత్రం అష్టమితో కలసి రావటంతో వైష్ణవ సాంప్రదాయం ప్రకారం ఈ వేడుకల్లో శాస్త్రోక్తంగా సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందోత్సాహాల నడుమ ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.

మండల సమావేశం 17న

గుడివాడ రూరల్ : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం 17వ తేదీ ఉదయం 10 గంటలకు ఉంటుందని ఎంపీడీవో విష్ణుప్రసాద్ తెలిపారు.

మచిలీపట్నం
• మచిలీపట్నం • పెడన • అవనిగడ్డ

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	140, 149, 160
చికెన్ విత్ స్కిన్	268
చికెన్ స్కిన్‌లెస్	278

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 545



జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు మేఘన

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థిని పి.మేఘన జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి అరుణ తెలిపారు. సత్యసాయి జిల్లా రామాపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి బాలికల జూనియర్స్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో మేఘన ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. అక్టోబరులో తమిళనాడులో జరిగే జాతీయబాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో మేఘన పాల్గొంటుందన్నారు.



రోడ్డు సమస్యను మంత్రి ర వీంద్రకు వివరిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ

చిన్నాపురం-పెదయాదర రోడ్డును అభివృద్ధి చేయాలి

● మంత్రి రవీంద్రకు బండి రామకృష్ణ వినతి

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : బందరు మండలం చిన్నాపురం-పెదయాదర ఆర్ అండ్ బి రోడ్డు రోడ్డును అభివృద్ధి చేయాలని మంత్రి కొల్లు రవీంద్రకు డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ కోరారు. మంత్రి రవీంద్రను కార్యాలయంలో కలిసి రోడ్ల సమస్యపై రామకృష్ణ చర్చించారు. సింహాచలం నుంచి ఎన్ గొల్లపాలెం, చినయాదర మీదుగా పెద యాదర వెళ్లే రోడ్డు పాడైందన్నారు. ఏఎంసీ వైస్ చైర్మన్ చిలంకుర్తి పిచ్చయ్య, పెదయాదర సర్పంచ్ గళ్లా తిమోతి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌సీ నియమించాలని ఏపీటీఎఫ్ వినతి

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : పీఆర్‌సీ నియమించి ఉపాధ్యాయ, ఉద్యోగులకు న్యాయం చేయాలని మంత్రి కొల్లు రవీంద్రకు ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యు.వి.రామారావు, జిల్లా అధ్యక్షుడు అంబటి పూడి సుబ్రహ్మణ్యం కోరారు. ఆదివారం గొడుగుపేట వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద మంత్రి కొల్లు రవీంద్రను ఏపీటీఎఫ్ నాయకులు కలిసి సమస్యలను వివరించారు. 2003 డీఎస్సీ వారికి 57వ జీవో అమలు చేసి పాత పెన్షన్ ఇవ్వాలని కోరారు.



మిలాద్ ఉన్ నబీ సందర్భంగా చల్లపల్లిలో ముస్లింల ర్యాలీ

ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

చల్లపల్లి, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజును పురస్కరించుకుని చల్లపల్లిలో మీలాద్ ఉన్ నబీ వేడుకలుఆదివారం వైభవంగా జరిపారు. ముస్లిం యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు. నారాయణరావు నగర్ గౌసియా మసీదు వద్ద నుంచి ర్యాలీ పురవీధుల్లో ఇస్లాం పతాకాలతో పెద్దమసీదు, ఇస్లాం నగరులోని మహబూబ్ సుభానీ జెండా చెట్టు మీదుగా ప్రధాన సెంటరుతో పాటు చల్లపల్లి వీధుల్లో ర్యాలీ సాగింది. మసీదు కమిటీ ప్రతినిధులు, ముస్లిం పెద్దలు, యువకులు, చిన్నారులు జెండాలు చేతబూని ర్యాలీలో పాల్గొనగా, పెద్ద ఇస్లాం పతాకాన్ని ప్రదర్శించారు.



సన్న, చిన్నకారు రైతులకు వ్యవసాయ పరికరాలు అందిస్తున్న వెంకట రామకృష్ణ, సమితి సభ్యులు

సత్యసాయి సేవాసమితి సేవలు అభినందనీయం

ఘంటసాల, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సత్యసాయి సేవా సమితి సేవలు అభినందనీయమని జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడుగొర్రెపాటి వెంకట రామకృష్ణ పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకలు ఆదివారం సాయి మినీ కల్యాణ మండపంలో జరిగాయి. సేవా సమితి జిల్లా అధ్యక్షుడు కొమరగిరి చంద్రశేఖర్ మాట్లాడుతూ సత్యసాయి జన్మదిన వేడుకల్లో భాగంగా విద్య, వైద్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శాస్త్రవేత్త జె.పద్మావతి మాట్లాడుతూ కారణజన్ముడు సత్యసాయి బాబా అన్నారు. చిన్న, సన్నకారు రైతులు 31 మందికి రూ.20 వేల విలువ గల వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. అనిల్ కుమార్, దోనేపూడి సాయిజ్యోతి, మచిలీపట్నం, మొవ్వ, ఘంటసాల సమితి కన్వీనర్లు ఆంజనేయ కుమార్, బి.వెంకటేశ్వరరావు, పోలన జయప్రసాద్, ఘంటసాల సమితి సభ్యులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఏవి నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు కె. వెంకటేశ్వరరావు,

ఉద్యమాలతోనే కార్మిక హక్కుల పరిరక్షణ

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఉద్యమాలతోనే కార్మికుల హక్కులకు రక్షణ లభిస్తుందని సీఐటీయు రాష్ట్ర అధ్యక్షుడు ఎ.వి. నాగేశ్వరరావు అన్నారు. సీఐటీయూ కృష్ణాజిల్లా 12వ మహాసభలు ఆదివారం బందరులోని జి.కన్వెన్షన్‌లో ముగిశాయి. అనంతరం జరిగిన ర్యాలీలో ఏవి నాగేశ్వరరావుతో పాటు సీపీఎం నాయకులు వై.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. సీఐటియు జిల్లా అధ్యక్షుడిగా కె వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా మాదల వెంకటేశ్వరరావు, కోశాధికారిగా పరుచూరి ధనశ్రీ, 12 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



ఒ.వై.చలం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

ఒ.వై.చలం సేవలు నిరుపమానం : ఎమ్మెల్యే కాగిత

బంటుమిల్లి, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సీనియర్ నాయకుడు, చినతుమ్మిడి మాజీ సర్పంచ్ ఒ.వై.చలం పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు ఆధ్వర్యంలో జరిగిన చలం సంతాప సభలో కాగితకృష్ణప్రసాద్ మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కార దిశగా ఎంతో కృషి చేశారని, ప్రజల కోసం సొంత స్థలాన్ని ఇచ్చిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. పీఏసీఎస్ అధ్యక్షుడు యిల్లూరి లీలాకృష్ణ, అంగర రంగనాథ్, రేవు గోపాలకృష్ణ, మార్కెట్ యార్డు డైరెక్టర్ వక్కలగడ్డ కరుణకుమార్, కూనసాని చిన్నా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా యార్లగడ్డ-నిమ్మగడ్డ రోడ్డు

● యార్లగడ్డ ఎస్టీ కాలనీ వద్ద అధ్వానం
● రోడ్డు పగుళ్లిచ్చి తరచూ ప్రమాదాలు

(చల్లపల్లి-ఆంధ్రజ్యోతి) : యార్లగడ్డ నుంచి నిమ్మగడ్డ వెళ్లే ప్రధాన రహదారి గోతులతో అత్యంత ప్రమాదకరంగా మారింది. యార్లగడ్డ ఎస్టీ కాలనీ వద్ద సీసీ రహదారి పూర్తిగా శిధిలావస్థకు చేరింది. కొంత భాగం రోడ్డు పగుళ్లిచ్చి ముక్కలైపోగా, రోడ్డు మధ్య లో పెద్దబండరాయి మాదిరిగా రోడ్డు భాగం పైకి లేచింది. టిప్పర్ల రాకపోకలతో రోడ్డు పూర్తిగా దెబ్బతింది. పగలైనా, రాత్రివేళైనా ఆదమరిచి వస్తే ప్రమాదాలబారిన పడి ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఉందని ప్రజలు ఆందోళన చెందు తున్నారు. గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ కరకట్టకు చేరుకునేలా నిమ్మగడ్డ లాకుల నుంచి నిమ్మగడ్డ గ్రామం మీదుగా యార్లగడ్డ, వక్కలగడ్డ, దేవరకోట వరకు రహదారి (పంచాయతీ రాజ్ స్పెషల్) నిర్మాణం జరిగింది. ఆ సమయంలో అప్పటికే యార్లగడ్డ ఎస్టీ కాలనీ వద్ద కొంతభాగం పంచాయతీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేసి ఉండటంతో ఆ భాగంలో కొత్తగా రహదారి నిర్మించకుండా వదిలేశారు. ప్రస్తుతం గతంలో నిర్మించిన సీసీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రమాదకరంగా మా రింది. దేవరకోట నుంచి విజయవాడ కరకట్టమీదుగా ప్రయాణించాలంటే ఈ రహదారిమీదుగా వెళ్లాల్సిందే. వక్కలగడ్డ, చిట్టూరు తదితర గ్రామాల వారు కరకట్ట చేరుకోవాలన్నా, యార్లగడ్డ ప్రజలు కరకట్టకు చేరుకోవాలన్నా ఈ రహదారే ప్రధాన మార్గం. పగిలిన రోడ్డుభాగం పైకి లేచి అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి ప్రమాదకరంగా ఉన్న రోడ్డు భాగాన్ని తొలగించి గొయ్యిని పటిష్టపరచాల్సిన అవసరం ఉంది. సీసీ రోడ్డు స్థానంలో నూతన రహదారి నిర్మాణానికి కృషిచేయాలి. తక్షణ మరమ్మత్తులు చేయకుంటే వాహనదారులు ప్రమాదాల బారినపడే అవకాశం ఉంది.



యార్లగడ్డ ఎస్టీ కాలనీ వద్ద రోడ్డు దెబ్బతినడంతో కుడివైపుగా వెళుతున్న కారు



ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌ను కలిసి రోడ్డు అభివృద్ధి చేయాలని కోరిన మంగళాపురం గ్రామస్థులు

రహదారుల అభివృద్ధికి కృషి

అవనిగడ్డ : రహదారుల అభివృదికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళాపురం గ్రామస్థులు ఆయనను కలిసి గ్రామ రహదారి సమస్యను వివరించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు పరుచూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు చేసిన విజ్ఞప్తిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పంచారు. ఇప్పటికే రహదారి విషయమై ప్రతిపాదనలు పంపించామన్నారు. రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. గ్రామస్థులు బుద్ధప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు.



ఎస్పీ గంగాధరరావుకు సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు

మచిలీపట్నం క్రైమ్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : బదిలీపై వెళ్తున్న ఎస్పీ ఆర్. గంగాధరరావుకు గోల్డ్ కన్వెన్షన్ హాలులో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎస్పీ సిహెచ్ రాజా, సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీ గంగాధరరావు మాట్లాడుతూ జిల్లా పోలీసింగ్‌లో అనేక మార్పులు తీసుకువచ్చామని, సిబ్బంది ఎంతో సహకరించారని అన్నారు.

విద్యార్థుల దాడి అవాస్తవం : షాహిద్‌బాబు

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : గొల్లనపల్లి బాలుర వసతి గృహం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి కాసిమ్మపై విద్యార్థులు దాడికి పాల్పడటం అవాస్తవమని జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారి షాహిద్‌బాబు పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ జరిపారని, విద్యార్థులు మద్యం తాగడం, దాడి చేయడం పూర్తిగా అవాస్తవాలని తేలిందన్నారు.



యువరాజ్, మౌనిక దంపతులకు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు అందిస్తున్న పర్యవేక్షకులు సత్యనారాయణ



అన్నదానం ట్రాలీలు ఆలయ ఈవోకు అందజేస్తున్న దాత యర్రంశెట్టి వినయ్‌బాబు

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో ప్రముఖులు

మోపిదేవి, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఐఏఎస్ అధికారి యువరాజ్, ఐపీఎస్ అధికారి మౌనిక దంపతులు ఆదివారం సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చక బృందంఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. నాగపుట్టలో పాలుపోసి స్వామి వారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. అర్చక బృందం వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి శేషవస్త్రాలతో సత్కరించారు. ఆలయ పర్యవేక్షకులు బొప్పన సత్యనారాయణ స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు అందించారు.

నిత్యాన్నదాన పథకానికి ట్రాలీలు వితరణ

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి మచిలీపట్నానికి చెందిన యర్రంశెట్టి వినయ్‌బాబు, మిత్రబృందం రూ.1.20 లక్షల విలువ చేసే ట్రాలీలను విరాళంగా అందజేశారు. ఆదివారం ఉదయం స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అన్నదాన ట్రాలీలను ఆలయ కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామవరప్రసాదరావుకు అందజేశారు.

చిరస్మరణీయుడు లంక వెంకటరత్నం

చల్లపల్లి, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఉపసర్పంచ్ నుంచి జడ్పీ చైర్మన్‌గా ఎదిగి రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న లంక వెంకటరత్నం చిరస్మరణీయులని వక్తలు పేర్కొన్నారు. కాంగ్రెస్ ముఖ్య నాయకులు, జిల్లా పరిషత్ మాజీ ఇన్‌చార్జి చైర్మన్ లంక వెంకటరత్నం(రత్తయ్య) 25వ వర్ధంతిని చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో కుమారుడు లంక కొండలు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. చల్లపల్లిలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం, యూపీ పాఠశాల ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. చల్లపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్‌కు లంక వెంకటరత్నం పేరు పెట్టాలని, చల్లపల్లిలో ఆయన కాంస్యవిగ్రహం ఏర్పాటుచేయాలని పలు ప్రతిపాదనలు చేశారు. తొలుత లంక వెంకటరత్నం - లక్ష్మీకాంతమ్మల చిత్రపటాలకు కుటుంబసభ్యులు, ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షుడు యార్లగడ్డ సోమశేఖరప్రసాద్ (లంకబాబు) అధ్యక్షతన జరిగిన సభలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, జడ్పీమాజీ వైస్‌చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, ప్రముఖులు మత్తి వెంకటేశ్వరరావు, మత్తి శ్రీనివాసరావు, హనుమానుల సురేంద్రనాద్ బెనర్జీ, మీర్ రిజ్వాన్, మోర్ల ప్రసాద్, యడ్ల మదుసూధనరావు, పరుచూరి వెంకటేశ్వరరావు, జివి.తాతారావు, దాసి సీతారామరాజు, వరదా హరిగోపాల్‌లు ప్రసంగించగా, ప్రముకులు మోర్ల రాంబాబు, నిడమానూరి దిలీప్‌కుమార్, బొందలపాటి వీరబాబు, ముమ్మనేని నాని, ఆకుల స్వభూప్రసాద్, నూకల లక్ష్మయ్య, సజ్జా చలపతిరావు, అడపా రాంబాబు, రావి రాజేశ్వరరావు, రావి చిట్టి, కొడాలి మురళి, తుటారం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



లంక వెంకటరత్నం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రముఖులు

మౌలాలీ బేగ్‌కు ఐకానిక్ అవార్డు



మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం వేద గాయత్రి పాఠశాల ఉపాధ్యాయుడు ఎండి మౌలాలీ బేగ్ ప్రతిష్ఠాత్మకమైన పాన్ ఇండియా ఐకానిక్ అవార్డు అందుకున్నారు. గుంటూరులోని నెక్స్ జన్ స్కూల్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎండి మౌలాలీ బేగ్‌కు ఆర్గనైజర్ అనిల్‌కుమార్, కో ఆర్డినేటర్ రమేష్ రాజా అవార్డు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల టీచర్లకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమానికి చంద్రముఖి సీరియల్ నటి స్వర్ణ, హైకోర్టు న్యాయవాది రజని, ఇస్రో ప్రతినిధులు మోహనరావు తదితరులు హాజరయ్యారు. మౌలాలీ బేగ్‌ను వేద గాయత్రీ ప్రిన్సిపాల్ లత అభినందించారు.



గంగానమ్మ జాతరలో ఎమ్మెల్యే కాగిత

బంటుమిల్లి, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): రామవరప్పమోడీ గ్రామంలో జరుగుతున్న గంగానమ్మ జాతరలో చివరి రోజు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. అమ్మ వారిని దర్శించుకని ప్రత్యేక పూజల చేశారు. గ్రామస్థులు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు వీరబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు యిల్లూరి లీలాకృష్ణ, రేవు గోపాలకృష్ణను ఘనంగా సన్మానించారు.

కొత్తపేట పీఏసీఎస్ చైర్మన్‌గా యలవర్తి



అవనిగడ్డ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : కొత్తపేట పీఏసీఎస్ చైర్మన్‌గా యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. సభ్యులుగా జెట్టి రాజేష్, బొప్పన శేషారావు బాధ్యతలు స్వీకరించారు. సొసైటీ సీఈవో సజ్జా ధర్మతేజ, సిబ్బంది పాలకవర్గ సభ్యులకు స్వాగతం పలికారు. యలవర్తి రాజనాగ మునేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు ఉత్తమ సేవలు అందిస్తూ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

110 మందికి కంటి వైద్య పరీక్షలు

నాగాయలంక, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని ఆధ్వర్యంలో మారుతీ విద్యానికేతన్ స్కూల్‌లో ఆదివారం ఉచిత కంటివైద్య శిబిరం జరిగింది. ప్రముఖ పారిశ్రామికవేత్త బొబ్బా గోవర్ధన్ ఆర్థిక సౌజన్యంతో శిబిరం నిర్వహించారు. డాక్టర్ రమ్యశ్రీ 110 మందికి పరీక్షలు చేసి, 85 మందిని ఆపరేషన్ కోసం ఎంపిక చేశారు. కనిగంటి నారాయణ,నాగబాబు, తలశిల లీలామనోహర్, మత్తి శివ, జమీల మస్తాన్ పర్యవేక్షించారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో..

చల్లపల్లి : చల్లపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం 176వ ఉచిత కంటి శుక్లాల వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ మోహనరావు 50 మందికి పరీక్షలు నిర్వహించి 21 మందిని ఐఓఎల్ శస్త్రచికిత్సలకు ఎంపికచేశారు. అమరావతి ఆసుపత్రిలో ఆపరేషన్లు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మాజేటి అమరవాణి, గోళ్ల వెంకటరత్నం, మలిశెట్టి చెంచురాములు, దింటకుర్తి జ్యోతి, కుసుమ, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, గోళ్ల ద్రోణపూర్ణచంద్రరావు, ఉరిమి రమేష్, సువర్చల, రాధికలు సేవలందించారు.

కరాటేలో అరవిందకుమార్‌కు రజత పతకం



మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : వరల్డ్ కరాటే ఫెడరేషన్ ఆధ్వర్యంలో టోక్యోలో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్‌లో మచిలీపట్నానికి చెందిన న్యాయవాది అరవింద కుమార్ రజత పతకం సాధించారు. టోక్యోలో ఆదివారం జరిగిన పోటీల్లో అమెరికా, శ్రీలంక, జపాన్ తదితర దేశాలకు చెందిన 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారాన్నరు.

నాంచారమ్మకు టీడీపీ నేతల నివాళి

కోడూరు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): టీడీపీ నేత బత్తుల శ్రీహరి మాతృమూర్తి బత్తుల నాంచారమ్మ (60) శనివారం రాత్రి మృతి చెందారు. ఆదివారం కోడూరు ఏడో వార్డులో శ్రీహరి నివాసం వద్ద నాంచారమ్మ భౌతికదేహాన్ని మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. శ్రీహరి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. టీడీపీ నాయకులు పిల్లి మల్లిఖార్జునరావు, వేముల వెంకటేశ్వరరావు, స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

నాగాయలంకలో ఆటల పోటీలు నేడు, రేపు

నాగాయలంక, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 15, 16 తేదీల్లో నాగాయలంక జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించనున్నారు. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్, యోగ, అథ్లెటిక్స్ అంశాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తారు. విద్యార్థులు స్టడీ, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లు తప్పనిసరిగా తీసుకురావాలని పోటీల ఇన్‌చార్జి, పీడీ గాజుల లక్ష్మీ ప్రసాద్ కోరారు.

సూర్యనారాయణ స్వామి శాంతి కల్యాణం

అవనిగడ్డ రూరల్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : వేకనూరులో ఉషాపద్మిని సమేత సూర్యనారాయణ స్వామి శాంతి కల్యాణం ఆదివారం వైభవంగా జరిగింది. ఆలయ వాస్తు సిద్ధాంతి పాకలపాటి రామచంద్రరావు ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు. తుంగలవారిపాలెంకు చెందిన తుంగల గోపాల్ - లక్ష్మీ ప్రియ దంపతులు పీటల మీద కూర్చుని పూజలు చేశారు. తుంగల శాంతమ్మ జ్ఞాపకార్థం మనమడు తుంగల సతీష్, తండ్రి నరసింహస్వామి ఆర్థిక సాయంతో అన్నదాన నిర్వహించారు. ఆలయ ధర్మకర్త తుంగల వీరవసంతరావు - ఇందిరా దంపతులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన సదస్సు నేడు

చల్లపల్లి, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : తక్కువ శ్రమ, తక్కువ పెట్టుబడితో అత్యధిక దిగుబడులు, ఆదాయాన్ని ఇచ్చే ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ప్రవాస భారతీయులు మండవ శేషగిరిరావు, రైతు నాయకులు హనుమానుల సురేంద్రనాద్ బెనర్జీ తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఉద్యానవనశాఖ అధికారిణి జె.జ్యోతి, ఘంటసాల కేవీకే సంచాలకులు డాక్టర్‌డి.సుధారాణి, డాక్టర్ వి.మంజువాణి, ఉండవల్లి ఆగ్రో ఫార్మ్స్ జీఎం బి.హరికృష్ణ సదస్సులో పాల్గొంటారాన్నరు. వక్క, కోకో, ఆయిల్‌పామ్, పనస పంటల సాగులో అవకాశాలు, ఉపయోగాలు, లాభాలపై అవగాహన కల్పిస్తారని చెప్పారు. రైతులు పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

పేద విద్యార్థులను దాతలు ఆదుకోవాలి

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : పేద విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. విద్యార్థి సహాయ సంస్థ ఆధ్వర్యంలో యూటీఎఫ్ భవనంలో ఆదివారం పేద విద్యార్థులకు రూ. 1,18,000 నగదుతో పాటు, దుస్తులను అందజేశారు. న్యాయవాది లంకిశెట్టి బాలాజీ తో పాటు రిటైర్డు డివిఈవో మట్టా రాధాకృష్ణమూర్తి, అప్పినేడి పోతురాజు, పామర్తి వీరరాఘవులు, అంబటి జగదీష్, మడమల రాంబాబు, ఎస్‌వివి రామారావు, కెపె ఉమామహేశ్వరరావు, కారుమూరి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.